

నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
శుక్రవారం 9-8-2024 పేజీలు 6
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం

కన్నింగ్ 'జగదీశ్వరుడి'పై సీఐడీ సీరియస్!

-పాత కేసుల్నీ తిరగదోడతామంటున్న పోలీసులు -ఇతరులపై ఆయన చేస్తున్న ఫిర్యాదుల్లో వాస్తవం లేదంటున్న సిబ్బంది -రంగంలోకి సీఐడీ ఉన్నతాధికారులు

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఏపీ నేరాన్వేషణ సంస్థ (సీఐడీ) స్వాధీనంలో ఉన్న ఆస్తుల్ని కూడా బ్యాంకుల్లో తాకట్టు పెట్టి భారీ రుణాన్ని కాజేసిన హయగ్రీవ సంస్థ యజమాని సీహెచ్ జగదీశ్వరుడి వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరమైంది. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా తాకట్టులో ఉన్న భూమిపై సీఐడీ తాజాగా హెచ్చరిక బోర్డుల్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. 'వుడా' ల్యాండ్ పూలింగ్ వ్యవహారాల్లో జరిగిన అవకతవకలపై సీఐడీ విచారణకు అప్పటి ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సీహెచ్ జగదీశ్వరుడిపై సీఐడీ కేసు నమోదు చేసింది. 2015నుంచి దీనిపై సీఐడీ విచారణ జరుపుతూనే ఉంది. ఎంవీపీ కాలనీలో జగదీశ్వరుడికి చెందిన భూముల్ని స్వాధీనం చేసుకుని, అక్కడ కూడా హెచ్చరిక బోర్డుల్ని ఏర్పాటు చేసింది. అయితే జగదీశ్వరుడు ఆ బోర్డుల్ని పీకేసీ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అవే ఆస్తుల్ని తాకట్టు పెట్టేయడం వైట్ కాలర్ నేరాల్లోనే అత్యధిక నేరంగా అధికారులు పరిగణిస్తున్నారు. అయినా సీఐడీ కూడా ఇన్నాళ్లు మౌనం వహించింది. ఇప్పుడు తాజాగా సీఐడీ మళ్లీ హెచ్చరిక బోర్డుల్ని పెట్టింది. సీఐడీ అధీనంలో ఉన్న ఈ స్థలంపై ఎటువంటి అమ్మకాలు గానీ, కొనుగోలు గాని నిషేధించడమైనదని, అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఈ హెచ్చరిక బోర్డులో సీఐడీ పేర్కొంది. ఎంవీపీ కాలనీ సెక్టార్-2లో సర్వే నంబర్ 5/పీ, 6/పీలో ఉన్న 3126.77గజాల నిర్మాణంలో ఉన్న ఇళ్లతో కూడిన స్థలం పూర్తిగా సీఐడీ అజమాయిషీలోకి వెళ్లిపోయింది. ఈ మేరకు జగదీశ్వరుడిపై ఇప్పటికే క్రైం నంబర్ 3/2013కి సంబంధించినందున దీన్ని జీవో ఎం.ఎస్ నంబర్ 124, ఆగస్టు 11, 2015న సీఐడీ ఆ స్థలం స్వాధీనం చేసుకున్నట్టు ఈ హెచ్చరిక బోర్డులో అధికారులు వివరాలు తెలిపారు. ఈ స్థలం సీఐడీ అధీనంలో ఉన్నప్పటికి దీన్ని బ్యాంకులో తాకట్టు పెట్టి భారీ మొత్తాన్ని రుణంగా తీసుకోవడం ద్వారా జగదీశ్వరుడు అటు సీఐడీని, ఇటు బ్యాంకునూ మోసం చేసినట్టు సీఐడీ నిర్ధారించింది. దీన్ని ఇప్పుడు సీఐడీ అధికారులు సీరియస్‌గా తీసుకున్నట్టు తెలిసింది.

పాత కేసుల పరిస్థితేంటో?

ఇదిలా ఉంటే పదుల కొలదీ జగదీశ్వరుడిపై నమోదైన కేసులకు సంబంధించి పోలీసు అధికారులు కూడా సమీక్షించినట్టు తెలిసింది.

విశాఖలో మరే వ్యక్తిపైనా ఇన్నేసి కేసులు లేవని, ఎంతోమందిని మోసగించిన జగదీశ్వరుడు కొంతమంది నేతల్ని అడ్డుపెట్టుకుని చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకున్నట్టు భావిస్తున్నారు. అంతేకాకుండా ఇటీవల కొంతమంది వ్యక్తులపై జగదీశ్వరుడు ఇచ్చిన ఫిర్యాదులపైనా చర్చించినట్టు తెలిసింది. వాస్తవానికి ఆయన చేసిన ఆరోపణల్లో పస లేదని కూడా చెబుతున్నారు. త్వరలో జగదీశ్వరుడు ఊచలు లెక్కపెట్టక తప్పదంటున్నారు.

ఆదివాసీ దినోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

పార్వతీపురం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకుని వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను గురువారం పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించేలా బృంద నృత్యాలు, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసే ప్రదర్శన శాలలు అందరినీ అవగాహన, ఆలోచింప చేసే విధంగా ఉండాలని సూచించారు. నాణ్యమైన భోజన వంటకాలను అందించాలన్నారు. వర్షం పడినా ఇబ్బందులు తలెత్తకుండా వాటర్ ప్రూఫ్ పగోడాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం వేదికను పరిశీలించారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అవుతుంది. అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ, అభివృద్ధి పనులకు శంఖు స్థాపన, శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలల సందర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు, అతిథుల సందేశాలు, గిరిజన పెద్దలకు సత్కారాలు ఉంటాయి. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఇతర అధికార అనధికారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్. శోబిక, ఐ టి డి ఎ ప్రాజెక్ట్ అధికారి ఎస్.సేధు మాధవన్, ఆర్డీఓ కె.హేమలత, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ అధికారి ఎస్. శాంతీశ్వర రావు, రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారి ఎమ్.జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.

'గ్రేటర్' స్థాయి సంఘం కోసం..

లక్షలకు లక్షలు కుమ్మరింపా!

-ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి పావులు -పార్టీ మారితే పదవులిస్తామంటూ ఎర -క్రాస్ ఓటింగ్ వేసిదెవరు? -10కి 10గెలుపు వెనుక కారణమిదేనా!

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి నేతలు పావులు కదిపారు. పదవులు ఎరతో గెలుపును లక్ష్యం చేసుకుంది. గెలవాలన్నది అనుకున్నదే తడవుగా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి స్థాయీ సంఘం ఎన్నికల్లో పదికి పదీ కొట్టేశారు. అయితే ఈ ఎన్నికల్లో లక్షలకు లక్షలు చేతులు మారాయన్నది నిర్వివాదాంశం. వైసీపీ శిబిరానికి నలుగురు కార్పొరేటర్లు దుమ్మా కొట్టడం, టీడీపీ శిబిరానికి కొంతమంది వైసీపీ కార్పొరేటర్లు హాజరు కావడం, భారీగా క్రాస్ ఓటింగ్ తదితర అంశాలు టీడీపీని విజయ తీరాలకు నడిపించాయి. ఒక్కో కార్పొరేటర్‌కు రూ.5లక్షలకు తక్కువ లేకుండా ఎర చూపించారని, వైసీపీ నుంచి టీడీపీకి వచ్చేస్తే పదవులూ ఉంటాయని ప్రలోభాల వల విసరడంతో కూటమిదే పైచేయి అయ్యింది. వాస్తవానికి ఒక్కో కార్పొరేటర్‌కు రూ.2లక్షలిద్దామని భావించిన కూటమి నేతలు..రాన్రాను డిమాండ్ ఎక్కువ కావడంతో అది రూ.5లక్షల వరకు వెళ్లిందంటున్నారు. టీడీపీ ఏర్పాటు చేసిన శిబిరం బస్సులో వైసీపీ కార్పొరేటర్లు దిగి ఓటేసేందుకు వెళ్లారంటే వెనుక ఏం జరిగిందో తెలుసుకోవచ్చు.

ఎవరా కార్పొరేటర్లు?

జీవీఎంసీ స్టాండిరగ్ కమిటీ ఎన్నికల్లో వైసీపీ తరఫున 10మంది పోటీ చేయగా అత్యధిక ఓట్లు 66. అంటే ఎవరూ కూడా 96సాధించలేక పోయారు. పోల్కైన ఓట్లు 960లో 96మంది ఎన్నికల్లో పాల్గొన్నట్టు కమిషనర్ తెలిపారు. వాస్తవానికి వైసీపీ తరఫున అప్పట్లో 58మంది కార్పొరేటర్లు ఎన్నికయ్యారు. గత మూడేళ్ల స్థాయీ సంఘం ఎన్నికల్లో వారిదే పైచేయి. ఇప్పటికే వైసీపీ నుంచి 12మంది కార్పొరేటర్లు అధికారికంగానే టీడీపీ, జనసేన పార్టీలకు వెళ్లిపోయారు. అయినప్పటికీ ఉన్న బలంతోనే సొంతంగా స్టాండిరగ్ కమిటీ గెల్చుకోవచ్చు. కానీ ఫలితం తారుమారైంది. దీంతో టీడీపీ నుంచి పోటీ చేసిన 10మందే ఎన్నికల్లో విజయం సాధించారు. టీడీపీకి ఓటేసిన ఆ కార్పొరేటర్లు ఎవరంటూ వైసీపీ లెక్కలేస్తోంది. అధికారులు సరిగా పని చేయలేరంటూ వేసిన అభాండాలతోనూ నేతలు పరువు పోగొట్టుకున్నారు. డబ్బులు మిగతా 2లో

మాదకద్రవ్యాల అలవాటుపడ వద్దు..

ర్యాగింగుకు పాల్పడవద్దు

-విజయనగరం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ సాయి కళ్యాణ చక్రవర్తి -మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దని యువతకు జిల్లా జడ్జి పిలుపు

విజయనగరం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లాలోని మహారాజా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలతో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయశాఖ మరియు జిల్లా పోలీసుశాఖ సంయుక్తంగా ర్యాగింగ్, మాదకద్రవ్యాలు వినియోగంవలన కలిగే అనర్థాలు, హెల్మెట్ ధారణపై న్యాయ మరియు చట్టపరమైన అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి శ్రీ సాయి కళ్యాణ్ చక్రవర్తి మరియు జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్ ఐపిఎస్ హాజరై, ఇంజనీరింగ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ సాయి కళ్యాలు చక్రవర్తి మాట్లాడుతూ - యువతదక మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి విలువైన జీవితాన్ని, భవిష్యత్తును అంధకారంలోకి తీసుకుపోతున్నారన్నారు. యువతను మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా జాగృతం చేసేందుకు మిగతా 2లో

ఆదివాసీల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేనా..?

-అధికారుల చిత్తశుద్ధి లోపం.. ఆదివాసులకు శాపం -నేడు ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవం

పార్వతీపురం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ప్రపంచవ్యాప్తంగా ఆదివాసీల జీవన విధానం మనుగడ అంతరించిపోతున్న తరుణంలో వాటి సంరక్షణ దిశగా ఐక్యరాజ్యసమితి నివారణ చర్యలకు ఉపక్రమిస్తూ 1994 సంవత్సరంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆగస్టు తొమ్మిదో తేదీగా ప్రకటించింది నాటి నుండి నేటి వరకు ప్రతి ఏటా ఆదివాసి దినోత్సవాలు ప్రభుత్వపరంగా జరుపుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో దినోత్సవ లక్ష్యము నెరవేరడం లేదంటే అతిశయోక్తి కాదు. 1997 సంవత్సరంలో గిరిజన హక్కులను కాపాడుతూ ప్రత్యేక చట్టాలను అమల్లోకి తెచ్చి నాటి నుండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్ల పైబడి నిధులను కేటాయిస్తూ ఖర్చు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితాలు ఉండడం లేదన్న ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఐటీడీఏలు 1985 సంవత్సరంలో ప్రారంభం నాటి నుండి నేటి వరకు ఆదివాసీల సంక్షేమము అభివృద్ధి గిరిజన ప్రాంతాల మౌలిక సదుపాయాల మెరుగు కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ ఫలితాలు ఆశించిన మేర ఉండడం లేదు. ఇప్పటికీ మారుమూల గిరిజన ప్రాంతాలలో పౌష్టికాహార లోపం రక్తహీనత శిశు మరణాలు బాల్యవివాహాలు సీజనల్ వ్యాధులైన మలేరియా డయోరియా తదితరాల విజృంభనలతో ప్రాణనష్టం అధికారులకు సవాల్గా మారుతున్నాయి అంటే అతిశయోక్తి కాదు. స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ వీరి జీవన విధానంలో ఆశించిన మార్పు చోటు చేసుకో లేదంటే అతిశయోక్తి కాదు. మారుమూల గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యం లేక విద్యా వైద్య సేవలు అంతంత మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి ప్రమాదకర పరిస్థితుల్లో డోలిమోతలు తప్పడం లేదంటే పరిస్థితి అవగతం అవుతుంది. గిరిజన చట్టాలు పక్క అమలు పై అధికారుల్లో చిత్తశుద్ధి లోపం పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఆదివాసీలకు శాపంగా పరిణమిస్తుంది. మన్యం జిల్లాలో ఇప్పటికీ రోడ్డు సౌకర్యం నోచుకోని గిరిజన శిఖర ప్రాంతాలు పదుల సంఖ్యలోనే ఉన్నాయి అలాగే డీఎస్సీ ప్రకటనను ప్రభుత్వం చేసినప్పటికీ ఏజెన్సీ స్పెషల్ మిగతా 2లో

వైసీపీ మునిగిపోయిన పడవ

-చరిత్రలో కలిసిపోతుంది -సభ్యుల విశ్వాసం కోల్పోయాక మేయర్‌గా ఎలా కొనసాగుతారు? -భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: వైసీపీ మునిగిపోయిన పడవ అని, ఒకప్పుడు ఆ పార్టీ ఉండేదని భవిష్యత్ లో చరిత్రగా చెప్పుకుంటారని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జి.వి.ఎం.సి. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పది స్థానాలకు పదింటిని గెలుచుకుని నూరు శాతం స్ట్రైకింగ్ రేట్ సాధించామని చెప్పారు. తనను కలిసిన 40 మంది కార్పొరేటర్లలో కూడా జగన్మోహన్ రెడ్డి విశ్వాసం కల్పించలేకపోయారని, 96 ఓట్లకు గాను 66 ఓట్లు కూటమి అభ్యర్థికి రావడమే ఇందుకు నిదర్శనమని తెలిపారు. మూడింట రెండు వంతుల సభ్యుల విశ్వాసం కోల్పోయిన తర్వాత మేయర్ స్థానంలో కొనసాగడం గురించి మిగతా 2లో

జిల్లాలో గంజాయి, నాటుసారా నిర్మూలనకు విస్తృత దాడులు చేపట్టాలి

-విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ -గంజాయి, నాటుసారా నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించిన జిల్లా ఎస్పీ

విజయనగరం క్రైమ్, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: విజయనగరం జిల్లాలో గంజాయి, నాటుసారా నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టి, వాటి నిర్మూలనకు విస్తృత దాడులు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆగష్టు 8న జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్ఈబి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మట్లాడుతూ - గ్రామ స్థాయిలో గంజాయి, నాటుసారా మరియు ఇతర మత్తు పదార్థాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. గంజాయి, నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలను నియంత్రించేందుకు గ్రామ స్థాయిలో ప్రత్యేక దృష్టి సారించి నిఘా ఏర్పాటు చేసుకోవాలన్నారు. సారా తయారీకి, అమ్మకాలకు అలవాటుపడిన నిందితులను జిల్లా వ్యాప్తంగా గుర్తించి, వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని, నాటుసారా అమ్మకాలు, తయారీకి పాల్పడకుండా ఉండేందుకు వారిపై బైండోవరు కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో నాటుసారా తయారీ, గంజాయి అక్రమ రవాణాపై క్షేత్ర స్థాయిలో నిఘా పెట్టాలని ఆధికారులను ఆదేశించారు. మారుమూల ప్రాంతాల్లో బెల్లం ఊటలను గుర్తించి, ధ్వంసం చేసే కేసుల్లో నిందితులను గుర్తించాలని, వారిపై చర్యలు చేపట్టాలన్నారు. గతంలో గంజాయి, నాటుసారా అక్రమ రవాణలో అరెస్టుకాబడిన నిందితులను విచారణ చేసి, అక్రమ మిగతా 2లో

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

-వేడుకల నిర్వహణకు అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేయాలి -జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

అనకాపల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఆగస్టు 15వ తేదీన స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు పూర్తిస్థాయిలో చేయాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో స్వాతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపట్టేందుకు, ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు మిగతా 2లో

కంచరపాలెం పోలీస్ స్టేషను సందర్శించిన సీపీ

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: కంచరపాలెం పోలీస్ స్టేషన్ ను సీపీ డా. శంఖబ్రత బాగ్చి గురువారం మధ్యాహ్నం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీ లించారు. ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి చెప్పారు. ఈ మేరకు కంచర పాలెం పరిధిలోని పలు కేసులకు సంబంధించిన రికార్డులను సీపీ పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచిం చారు. అనంతరం ఆయన కంచర పాలెం, ఎయిర్ పోర్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను సందర్శించారు. ఈ మేరకు సీపీ, విజిటింగ్ పుస్తకంలో స్టేషన్ల పనితీరుపై అభిప్రాయాన్ని రాశారు. తర్వాత ఆయన ఫోన్లో క్రైమ్ డిసిపి వెంకటరత్నంతో మిగతా 2లో

కంచరపాలెం పోలీస్ స్టేషను సందర్శించిన సీపీ

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ అన్ని క్రైమ్ పోలీస్ స్టేషన్లను అధికారులు విజిటింగ్ చేయడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. జ్యోతిష్యం జాతకం ద్వారా వ్యక్తిగత సమస్యల కొరకు మరియు వివాహ సిపి పోలీస్ స్టేషన్ సందర్శించినప్పుడు సిఐ ఎస్ భాస్కరరావు.

జిల్లాలో గంజాయి, నాటుసారా
నిర్మూలనకు విస్తృత దాడులు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

రవాణ మూలాలను గుర్తించి, అందుకు బాధ్యులైన వారిని కూడా ఆయా కేసుల్లో నిందితులుగా చేర్చాలని ఆదేశించారు. గ్రామా స్థాయిలో బెల్టుషాపులపై అకస్మిక దాడులు నిర్వహించి ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాపై నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. దర్యాప్తులో ఉన్న కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎక్జిక్యూట్ చేయాలని ఆదేశించారు. దర్యాప్తులో ఉన్న కేసుల్లో దర్యాప్తును వేగవంతంగా పూర్తిచేసి, కోర్టులో నిందితులపై అభియోగ పత్రాలను దాఖలు చేయాలని ఎస్ఈబి అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హీన్, అసిస్టెంట్ కమీషనరు, ఎన్ఫోర్సుమెంటు సూపరింటెండెంట్లు మరియు ఇతర ఎస్ఈబి అధికారులు పాల్గొన్నారు.

'గ్రేటర్' స్థాయి సంఘం కోసం..
లక్షలకు లక్షలు కుమ్మరింపా!

(మొదటి పేజీ తరువాయి)

ఎర వేస్తే ఎవరైనా ఒక్కటే అన్నది ఈ ఎన్నికల్లో రుజువైందని చెప్పవచ్చు.

ఆ నలుగురి వల్లే తారుమారు?

గత సాధారణ ఎన్నికల్లో ఘోరంగా ఓటమి చవి చూసిన వైసీపీకి ఈ ఎన్నికల్లోనూ దారుణ ఫలితాలు కనిపించాయి. జీవీఎంసీలో చక్రం తిప్పుతున్న ఆ నలుగురి వల్లే ఇలా జరిగిందంటూ ఇప్పుడు పోస్టుమార్టం జరుగుతోంది. కార్పొరేటర్లకు వైసీపీలో కనీసం గౌరవం దక్కడం లేదని, అందువల్లే కొంతమంది కూటమి వైపు మొగ్గు చూపించారని చెబుతున్నారు. అదే విధంగా నడిపించే నేత లేకపోవడమూ మరో కారణం. ఉత్తరాంధ్ర జిల్లాల వైసీపీ కో-ఆర్డినేటర్‌గా వచ్చిన వైవీ సుబ్బారెడ్డి వ్యూహాలు ఫలించడం లేదు. ఆయనొచ్చాక పట్టభద్రుల ఎమ్మెల్సీ సీటు కూడా టీడీపీకే వెళ్లిపోయింది. ఆ తర్వాత సాధారణ ఎన్నికల్లో కూడా ఆయన చక్రం పనిచేయడం లేదు. ఇప్పుడు జీవీఎంసీ..త్వరలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పరిస్థితీ ఇంతేనని సీనియర్లు చెబుతున్నారు. సాక్ష్యాత్తూ వైవీ సుబ్బారెడ్డి విశాఖలో ఉన్న సమయంలోనే జీవీఎంసీ స్టాండిరగ్ కమిటీ చేజారిపోవడాన్ని ఆ పార్టీ కార్యకర్తలు జీర్ణించుకోలేకపోతున్నారు. అప్పట్లో విజయసాయి రెడ్డి ఉన్నప్పటి పరిస్థితిని అంతా గుర్తు చేసుకుంటున్నారు.

డి.ఎల్.రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో
నిరుపేదలకు బిర్యానీ ప్యాకెట్ల పంపిణీ

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: డి .ఎల్ .రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ అద్వర్యం లో నిరుపేదలకు బిర్యానీ ను ధర్మాల ఫౌండేషన్స్ అధ్యక్షులు ధర్మాల ఆనంద్ కుమార్ రెడ్డి పంపిణీ చేశారు .సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వాహణ తోనే సంతృప్తి సాధ్యపడుతుందని డి .ఎల్ .రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆనంద్ కుమార్ రెడ్డి అన్నారు .కార్మిక నాయకుడిగా కార్మిక రంగం లో ముఖ్యంగా రక్షణ రంగం లో విశేష సేవలు అంధించారన్నారు .సేవా కార్యక్రమాలు నిర్వాహణ లో భాగంగా పేదలకు అన్నదానం విద్యార్థుల కు స్కాలర్ షిప్‌లుతో పాటు ఉచితంగా పుస్తకాలు పంపిణీ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు .నగరంలో ఈ రోజు కప్పరాడ, తాటిచెట్లపాలెం రైల్వేస్యూకానీ అక్కయ్యపాలెం ద్వారకానగర్ దొండపర్తి, రైల్వేస్టేషన్ ఆర్టీసీ కాంప్లెక్స్ తదితర ప్రాంతాలలో నిరుపేదలకు బిర్యానీ అందచేశారు అనంతరం కప్పరాడ సాయిబాబా గుడి వద్ద అన్నదానం నిర్వహించారు సీతమ్మధార పాపా హెూమ్ లో అన్నదానం చేశారు .కార్యక్రమం లో ట్రస్ట్ ప్రతినిధులు కృష్ణకాంత్ రెడ్డి, జానకిరామ్,జై కుమార్,ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దూరవిద్యకు అడ్మిషన్లు ప్రారంభం

కె.కోటపాడు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం(దూర విద్యా విధానం) ద్వారా టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సులకు 2024-2025 విద్యాసం వత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యా యని ఏపీ సార్వత్రిక విద్యాపీఠం స్థానిక అయ్యన్న ఇంగ్లీష్ మీడియం స్కూల్, అయ్యన్న జూనియర్ కాలేజీ స్టడీ సెంటర్ల కో-ఆర్డినేటర్ డాక్టరు ఖాశీం తెలిపారు. 14 సంవత్సరాల వయస్సు, చదవటం, వ్రాయటం పరిజ్ఞానం కలవారు, పదవ తరగతి పరీక్షలు ఫెయిలయిన వారు, చదువుతూ మధ్యలో మానే సిన వారు టెన్త్ క్లాస్ కోర్సులో చేరేందుకు అర్హులని చెప్పారు. అలాగే 15 ఏళ్లు నిండి పదవ తరగతి పూర్తయిన వారు, ఇంటర్మీడియట్ ఫెయిలయిన వారు, చదు వుతూ మధ్యలో మానేసిన వారు ఇంటర్మీడియట్ కోర్సులో చేరి ఐదు సబ్జెక్టులతో సింగిల్ సిట్టింగ్ విధానం ద్వారా కోర్సు పూర్తి చేయవచ్చని అయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 31 వ తేదీ లోగా టెన్త్, ఇంటర్మీడియట్ కోర్సులలో చేరవచ్చునని వివరాల కోసం స్టడీ సెంటర్ల పనివేళల్లో నేరుగా సంప్రదించవ చ్చునని అయ్యన్న కాలేజీ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఖాశీం తెలిపారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవం

కొయ్యూరు, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: నియోజకవర్గ ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి కొయ్యూరు ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా శుక్రవారం అనగా రేపు 9వ తేదీన పాడేరు మండలం కుమ్మరిపుట్టు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఇంటి వద్ద జరుపుతున్న ఆదివాసి దినోత్సవ వేడుకకు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉదయం 10 గంటలకు హాజరు కావాలసిందిగా తెలుగుదేశం పార్టీ నియోజకవ ర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ప్రకట ద్వారా ఆహ్వానించారు. అలాగే కొయ్యూరు మండలం నుండి ఎన్డీఏ కూటమి తెలుగుదేశం , బిజెపి, జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు కుమ్మరపుట్టు వద్ద జరిగే ఆదివాసీ దినోత్సవ వేడుక కార్యక్రమానికి శుక్రవారం హాజరు కావలసింది గా గిడ్డిఈశ్వరి తో పాటు కొయ్యూరు మండ పార్టీ ప్రధాన కార్యదర్శి మరియు క్లస్టర్ ఇంచార్జి తోట దొరబాబు ఆహ్వానించారు.

వైసీపీ మునిగిపోయిన పడవ

(మొదటి పేజీ తరువాయి)

వైసీపీ పునరాలోచన చేసుకోవాలని హితవు పలికారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా గెలుపు కూటమిదే

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఎవరైనా ఘన విజయం ఖాయమని జోస్యం చెప్పారు. దౌర్జన్యాలతో 30 శాతం ఏకగ్రీవాలు చేసుకున్న వైసీపీ, ప్రతిపక్ష నాయకుల నామినేషన్లు సైతం విత్ డ్రా చేయించి స్థానిక సంస్థలను గెలుచుకుందన్నారు. అదే వైసీపీ ఇప్పుడు రాజకీయ విలువలు, నైతికతల గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని విమర్శించారు. రాష్ట్రాభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వంతో కలిపి నడవాలనుకుంటున్న వారే కూటమికి మద్దతుగా నిలబడుతున్నారన్నారు. వైసీపీ తమ నాయకులను క్యాంపులకు తరలించడాన్ని ప్రస్తావిస్తూ కూటమికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న వారిని ఎవరూ ఆపలేరని చెప్పారు. వైసీపీ విధ్వంస పాలన పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్న ప్రజలు ఎన్నికల్లో ప్రతిపక్ష హెూదా కూడా ఇవ్వకుండా ఆ పార్టీపై కసి తీర్చుకున్నారని, ఎన్నికలు మరికొన్ని నెలలు ఆలస్యమైతే బంగ్లాదేశ్, శ్రీలంకలలో మాదిరిగా ప్రజలు వైసీపీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి ఉండేవారని పేర్కొన్నారు.

మేం గేట్లు ఎత్తేస్తే వైసీపీ లో ఎవరూ మిగలరు

2019లో 23 సీట్లతో ప్రతిపక్ష హెూదా పొందిన టీడీపీ నుంచి కొందరు ఎమ్మెల్యేలను తీసుకుంటే ఆ హెూదా ఉండదని శాసనసభ సాక్షిగా చంద్రబాబు నాయుడుని ఎగతాళి చేసిన జగన్మోహన్ రెడ్డి, ఇప్పుడు 10 శాతం స్థానాలు కూడా గెలుచుకోక పోయినా ప్రతిపక్ష హెూదా కోరుకోవడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. ప్రజా సమస్యలపై సభలో మాట్లాడకుండా, సీఎంగా ఉన్నప్పుడు రక్షణ కోసం నియమించుకున్న 900 మందిని తిరిగి సెక్యూరిటీగా కావాలని అడుగుతున్న జగన్ మానసిక పరిస్థితిని సమీక్షించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోనే రాష్ట్రపతి పాలన డిమాండ్ చేసి జగన్ ఢిల్లీలో అభాసు పాలయ్యాడని తెలిపారు. కూటమి ప్రభుత్వం గేట్లు తెరిస్తే ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు సహా ఎవరూ వైసీపీలో మిగలరని గంటా శ్రీనివాసరావు చెప్పారు.

అయిదేళ్లలో అద్భుతమైన రాజధాని

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాబోయే అయిదేళ్లలో ఆంధ్రుల కలల రాజధాని అమరావతిని పూర్తి చేస్తామని చెప్పారు. ఆంధ్రుల జీవనాడి పోలవరాన్ని 2026కి అందుబాటులోకి తీసుకువచ్చి రాష్ట్రాన్ని సస్య శ్యామలం చేస్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర బడ్జెట్ లో ఈ రెండు ప్రాజెక్టులకు భారీగా నిధులు కేటాయించారని పేర్కొన్నారు.

భోగాపురం వరకు మెట్రో, ఎక్స్ ప్రెస్ హైవే, 12 ఫ్లై ఓవర్లు

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో భోగాపురం నుంచి భీమిలి వరకు ఉన్న ప్రాంతం హైదరాబాద్ లోని గచ్చిబౌలి, మాదాపూర్ హైటెక్ సిటీలా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని గంటా తెలిపారు. విశాఖ నుంచి భోగాపురం వరకు మెట్రో రైలుతో పాటు ఎక్స్ ప్రెస్ హైవే కూడా అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించడానికి 12 జంక్షన్లలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిలు నిర్మిస్తామన్నారు. బినామీలతో కొనిపించిన భూముల ధరలు పెంపు కోసం భోగాపురం ఎక్స్ ప్రెస్ రోడ్డును అనకొండలా ఇష్టమొచ్చినట్టు మెలికలు తిప్పారని పేర్కొన్నారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల ఎలైన్మెంట్ లను సమీక్షించి మార్పు చేస్తామని ప్రకటించారు. నష్టపరిహారం విషయంలో బాధితులకు న్యాయం చేసిన తర్వాతే భీమిలిలో ప్రధాన రహదారులను విస్తరిస్తామని చెప్పారు.

2 లక్షల గజాలు భయపెట్టి లాక్కున్నారు

పార్టీ ఇంచార్జీ గా ఉన్న ఒక ముఖ్య నాయకుడు భూ యజమానులను భయపెట్టి విశాఖ, విజయనగరం జిల్లాల్లో కనీసం 2 లక్షల గజాల భూములను లాక్కున్నారని తెలియజేశారు. వేల ఎకరాల అసైన్డ్ భూములను వైసీపీ నాయకులు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రీ హెూల్డ్ చేసుకున్నారని, ఇందులో వైసీపీ పార్టీ ఇంచార్జీలు, మంత్రులు, సీఎంఓలోని ఉన్నతాధికారులుగా చలామణి అయిన ఐ.ఎ.ఎస్.లు ఉన్నారని చెప్పారు. విశాఖ ఫైల్స్ పేరుతో తొందర్లోనే ఆధారాలతో సహా ఆ వివరాలు వెల్లడిస్తామన్నారు.

నిజమైన బాధితులకు కూడా టీడీఆర్ ఇవ్వాలంటే ఆలోచించేలా చేశారు

వైసీపీ నాయకులు టీడీఆర్ స్కాముల కారణంగా నిజమైన బాధితులకు టీడీఆర్ లు ఇవ్వాలన్నా ఆలోచించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ, తిరుపతి,

తణుకు టీడీఆర్ ల కారణంగా సింహాచలం బి.ఆర్.టి.ఎస్. బాధితుల టీడీఆర్ లు విడుదలకు నోచుకోలేదని చెప్పారు. దీన్ని స్పెషల్ కేసుగా పరిగణించి, టీడీఆర్ లు విడుదల చేయాలని మంత్రి పి.నారాయణకు విజ్ఞప్తి చేసి ఒప్పించామని వివరించారు. జగన్మోహన్ రెడ్డి తన సొంత కుటుంబ కోసం రుషికొండ ప్యాలెస్ డిజైన్ చేసుకున్నట్టుగా ఉందని, హెూటల్, కన్వెన్షన్ సెంటర్ ఇలా దేనికి వినియోగించలేని విధంగా ఆ ప్యాలెస్ నిర్మాణం ఉందని తెలిపారు. కార్యక్రమంలో ఏపీటీఎస్ మాజీ చైర్మన్ కొయ్య ప్రసాదరెడ్డి, కార్పొరేటర్లు పి.వి.నరసింహం, పిల్లా మంగమ్మ పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వేడుకలను విజయవంతం చేయాలన్నారు. అనకాపల్లి స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటంబీకులు, ఇతర ప్రముఖులతో పాటు అందరూ ఆహ్వానితులేనని తెలిపారు. స్టేజ్ అలంకరణ, సీటింగ్ ఏర్పాటు, స్టాల్స్ ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు పనులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పైలెట్ వాహనం ఫిట్ నెస్ చెక్ చేసుకోవాలన్నారు. ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు దృష్టి సారించి, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకలకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా అధికారులందరూ సాంప్రదాయ చేనేత వస్త్రాలు ధరించి స్వతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, ఎడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విజయభాస్కర్, ఇన్చార్జి డీఆర్వో వై.శ్రీనివాసరావు, అనకాపల్లి ఆర్డీవో చిన్నికృష్ణ, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల అలవాటుపడ వద్దు..
ర్యాగింగుకు పాల్పడవద్దు

(మొదటి పేజీ తరువాయి)

సమర్థమంతంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు పోలీసు వారి సహకారంతో ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. యువత మాదర ద్రవ్యాలు వినియోగించడం వలన వారి జీవితంలోపాటు వారి కుటుంబ జీవితాలు నాశనం అవుతాయన్నారు. అందువలన ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా జడ్జి శ్రీ సాయి కళ్యాణి చక్రవర్తి కోరారు. అలాగే విధ్యా సంస్థల్లో విద్యార్థులు ర్యాగింగ్ పాల్పడవద్దని, ర్యాగింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పుసరిగా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణాలు చేయాలని జిల్లా జడ్జి సాయి చక్రవర్తి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి, హెరాయిన్, కొకైన్, డ్రగ్స్ నుండి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలకు ఒకసారి అలవాటుపడితే వారు వాటికి త్వరగా బానిసలుగా మారే అవకాశం ఉందన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన చాలామంది విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, వాటికి దూరంగా ఉండాలని, మంచి లక్ష్యంతో ఉన్నత చదువులను చదివి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొని వచ్చే విధంగా వారి భవిష్యత్తును రూపకల్పన చేసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాలు కలిగి ఉన్న, సేవించిన, అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవన్నారు. విద్యార్థులకు ర్యాగింగు వలన కలిగే దుష్ప్రభావాలను వివరించి, అవగాహన కల్పించారు. విద్యార్థులు సహ విద్యార్థులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలన్నారు. సీనియకు విద్యార్థులు తోటి విద్యార్థుల పట్ల శృతిమించి ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించాలన్నారు. ర్యాగింగుకు పాల్పడిన విద్యార్థులపై చట్టరీత్యా చర్యలు చేపట్టడంతోపాటు అర్ధంతరంగా వారి చదువు, కెరీర్ కూడా నాశనం అవుతుందన్న విషయాన్ని ప్రతీ విద్యార్థి గమనించాలన్నారు. నూతన విద్యార్థులతో పరిచయాలు ఆహ్లాదకరంగా, ఆరోగ్యవంతంగా ఉండాలని, ర్యాగింగు పేరుతో ఇతర విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ర్యాగింగు పేరుతో తోటి విద్యార్థులను కించపర్చడం, కొట్టడం, నిర్బందించడం. దాడులకు పాల్గడం. అనైతికంగా ప్రవర్తించడం వంటి చర్యలకుపాల్పడవద్దన్నారు. అదే విధంగా ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణాలు చేయాలని జిల్లా ఎస్పీ కోరారు. ప్రతి సంవత్సరం దేశంలో 2.5 లక్షల మంది రోడ్డు ప్రమాణాల్లో మరణిస్తున్నారని, 1-5 లక్షల మంది గాయపడుతున్నారన్నారు. ఇతర కారణాలతో మరణించేవారి సంఖ్య కంటే రోడ్డు ప్రమాణాల కారణంగానే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు.

ప్రతి ఒక్కరూ హెల్మట్ ధరించి ప్రాణాపాయం నుండి రక్షణ ప్రమాణతో పోలీసుశాఖకు సహకరించాల్సిందిగా జిల్లా ఎస్పె కోరారు. అనంతరం ఎంజీఆర్ కళాశాల విద్యార్థులు 52 మందికి జిల్లా జడ్జి శ్రీ సాయి కళ్యాణ చక్రవర్తి, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ శ్రీమతి విజయ కళ్యాణి గార్ల చేతులు మీదుగా హెల్మెట్లు అందజేశారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి రోడ్డు భద్రతా నియమాలు పాటించి. రోడ్డు ప్రమాదాలను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జ్ శ్రీ సాయి కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ శ్రీమతి విజయ కళ్యాణి, ఎంజిఆర్ కళాశాల డైరెక్టర్ శ్రీ సీతారామరాజు, విజయనగరం డిఎస్పీ ఆర్. గోవిందరావు, భోగాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.రామకృష్ణ స్పెషల్ బ్రాంచ్ సిఐలు ఈ నర్సింహమూర్తి, ఇతర పోలీసు అధికారులు, కళాశాల ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఆదివాసీల ఆశలు, ఆకాంక్షలు నెరవేరేనా..?

(మొదటి పేజీ తరువాయి)

డీఎస్సీ ప్రకటించే వెసులుబాటు కల్పించేలా జీవో నెంబర్ మూడును చట్టపరం చేయాల్సి ఉంది. అధికారుల అర్భాటంగా చెబుతున్న 1/70 చట్టం పక్కా అమలకు మాత్రం నోచుకోవడం లేదంటే విచారించాల్సిందే. మరింత ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీ వర్గాల అభ్యున్నతికి కేటాయిస్తున్న నిధులు దారిమల టం ఇతరత్రా అవసరాలకు ప్రభుత్వాలు వాడుకోవడం మూలంగా ఆయా వర్గాల అభివృద్ధికి ఆశించిన రీతిలో నోచుకోవడం లేదని వీటిపై ఎన్ని మార్లు ఆయా వర్గాలు ఆందోళనలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఫలితం శూన్యంగా మారుతుంది. ప్రతి ఏటా ఉత్సవాల పేరిట ప్రభుత్వం అధికారికంగా కార్యకలాపాలను తూతూ మంత్రంగా చేసి తర్వాత నిర్లక్ష్యం చేయడం కంటే నిజంగా ఆదివాసీల దినోత్సవం సార్థకత చేకూరాలంటే పాలకులు అధికారులు ఆయా వర్గాల అభ్యున్నతికి ఆయా వర్గాల ఆకాంక్షలు నెరవేరేందుకు చిత్తశుద్ధితో కంకణబద్ధులే ఉంటే వారిలో వెలుగు రేఖలు నింపుతారని వేరే చెప్పనక్కర్లేదు ఇదే విషయాన్ని ఆదివాసీలు కూడా ఆశిస్తున్నారు. ఇకమీదటైనా ఆ దిశగా అందరూ అడుగులు వేసి ఆదివాసి దినోత్సవానికి సార్థకత చేకూరుస్తారని ఆశిద్దాం. అదవి తల్లికి పాలాభిషేకం చేసిన ఐటీడీఏ పీవో, ఎమ్మెల్యే విజయ్ చంద్ర... ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ముందు రోజు గురువారం పార్వతీపురం కేంద్రంగా ఉన్న ఐటీడీఏ ఆవరణలో ఉన్న అదవి తల్లి విగ్రహానికి ప్రాజెక్ట్ అధికారి ఎస్ సేతు మాధవన్, నియోజకవర్గ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రలు, వివిధ గిరిజన సంఘాల నాయకులు, ఆదివాసీలు పాలాభిషేకం చేసి ఆదివాసి దినోత్సవ ఘనతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి సంతతికి సాంప్రదాయాలకు ప్రముఖ స్థానం ఉందని అనాదిగా ఆదివాసుల వీటికి నిలువుటద్దంలో నిలిచారని వారి సంరక్షణకు అభ్యున్నతికి సంక్షేమానికి ప్రభుత్వాలు కట్టుబడి ఉంటాయని ధీమా పలికారు. శుక్రవారం చేపట్టబోయే అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో పార్వతిపురం కేంద్రంగా పండగ వాతావరణం లో చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా వ్యాప్త ఆదివాసీ నాయకులు వివిధ వర్గాల సంస్థల యాజమాన్యాల పెద్దలు కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు అధికారులు ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

కష్టంలో ఉన్న ప్రతి ఒక్కరిని సంఘం ఆదుకుంటుంది

-రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు హనుమంతరావు, ధనుం జయఆచారిలు -బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన సంఘ నాయకులు

గరుగుబిల్లి, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: కష్టంలో ఉన్న విశ్వబ్రాహ్మ ణులను సంఘం ఆదుకోవడం జరుగుతుందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్ష , కార్యదర్శులు పాములూరు హనుమంతరావు, సర్వసిద్ధి ధనంజయఆచారిలు వెల్లడించారు. ఇటీవల ఏలూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమా దంలో మరణించిన, మరియు గాయపడిన విశ్వబ్రాహ్మణ కుటుం బాలను రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు పరామ ర్శించారు. ఈసందర్భంగా మండల పరిధిలోని పెద్దూరు గ్రామంకు చెందిన ముగడ కృష్ణవేణి బస్సు ప్రమాదంలో మృతి చెందడంతో విశ్వబ్రాహ్మణ సంఘం తరపున 90వేల రూపాయలు ఆర్థిక సహాయమును అందజేశారు. అదేవిధంగా ఈబస్సు ప్రమాదంలో తీవ్రగాయాలు, స్వల్పగాయాలు పాలైన వారికి సంఘం తరపున ఆర్థిక సహాయమును అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రా హ్మణుల సంఘం మహిళ అధ్యక్షు రాలు వాసవి, పార్వతీపురం మన్యం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్య క్షులు కొమ్మనాపల్లి గౌరీశ్వరరావు, అజ్జరాపు కాశీవిశ్వేశ్వరరావు, ముగడ హరిబాబు, శ%శీ%బాన వెంకట రమణ, చింతాడ తవిటాచారి, కిర్లంపల్లి తిరుపతిరావు, కట్టోజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలలో విజయకేతనం ఎగరవేసిన కూటమి



పలాస, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో చైర్మన్ విజయకేతనం ఎగరవేసిన కూటమి.ఈరోజు జరిగిన బొడ్డపాడు గ్రామ ఎన్నికలలో విజయకేతనం ఎగరవేసిన బొడ్డపాడు కూటమి. చైర్మన్ గా ఎన్నికైన శ్రీమతి పోతనపల్లి గుణావతి (చిరంజీవి) పలాస మండలం వజ్రపుకొత్తూరు ఎంపీపీ స్కూల్ చైర్మన్ ఎన్నికలో చైర్మన్ గా ఇరోతు వేణు వైస్ చైర్మన్‌గా కథంబాల డిల్లేశ్వరరావు ఎన్నిక కాబడ్డారు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు

నందమూరి నటసింహం బాలకృష్ణ

పలాస, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లో సినీ పరిశ్రమలో నటుడిగా 50 ఏళ్ళు పూర్తిచేసుకోవడంతో ఇటు తెలుసు పరిశ్రమ, అటు అభిమానులు స్పెషల్ సెలబ్రేషన్స్ చేస్తున్న సంగతి అందరికి తెలిసిందేఅందులో భాగంగా పలాస నియోజకవర్గంలో బాలక్రిష్ణ అభిమానులు పలాస నియోజకవర్గ తొలి శాసన సభ్యురాలు గౌతు శిరీషతో కలసి కేక్ కట్ చేసి విలువైన మొమెంటో అందించి సెలబ్రేట్ చేసుకొ

సీజ్ చేసిన సారా, మద్యం ధ్వంసం

మక్కువ, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మండలపరిధిలోని నాటుసారా, మద్యం వివిధ కేసుల్లో పట్టుబడి సీజ్ చేసిన నాటుసారా, మద్యం గురువారం ధ్వంసం చేసినట్లు యస్సై పి నరసింహమూర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన 647 లీటర్లు సారాయి, 155 లీటర్లు మధ్యాన్ని మన్యం జిల్లా ఏయస్పి సునీల్ షారోన్ ఆధ్వర్యంలో, కొంతమంది మధ్యవర్థుల సమక్షంలో చెముడుకు వెళ్లే రహదారిని ఆనుకొని ఉన్న బట్టిగట్టు ప్రాంతంలో పూర్తిగా ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్

దేవానంద్ జిల్లాకు రాక

విజయనగరం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ జిల్లాలో ఒక రోజు పర్యటన నిమిత్తం గురువారం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. గతంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా వున్న కాలంలో విజయనగరం జిల్లా పోర్టుఫోలియో జడ్జిగా పలు మార్లు ఆయన జిల్లాను సందర్శించారు. జిల్లాకు వచ్చిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవానంద్ ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి సాయి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు న్యాయాధి కారులు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏ హరీష్, కార్యదర్శి వి జి సంతోష్, సీనియర్ న్యాయవాది కె వి ఎన్ తమ్మన్నశెట్టి, న్యాయవాదులు బొడ్డు సత్యనారాయణ, ఎల్ సత్యనారాయణ, ఎస్ ఎస్ ఎస్ ఎస్ రాజు పాల్గొన్నారు.

దుప్పాడ విద్యా కమిటీ ఎన్నికల్లో

వైసిపి మద్దుతుదారులు విజయం

విజయనగరం రూరల్, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మండలంలోని దుప్పా డ గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యా కమిటీ ఎన్నిక గురువారం జరిగింది.ఈ ఎన్నికల్లో వైసిపి మద్దతు దారులు నక్క అప్పల రాజు(చిన్న)చైర్మన్ గా వైస్ చైర్మన్‌గా చుక్క వరలక్ష్మి తో పాటు 13 డైరెక్టర్లు ఎన్నికయ్యా రు. మొత్తంగా 15 మంది డైరెక్టర్ల కు గాను 14 మంది డైరెక్టర్లు వైసిపి మద్దతు దారులు గెలవడంతో చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను దక్కించుకున్నారు.విద్యా కమిటీ ఎన్నుకల్లో గెలుపొందిన వారిని గ్రామ సర్పంచ్ కరుమజ్జి లక్ష్మీ, ఎం.పి.టి.సి.కెల్ల కృష్ణ వేణి, వైసిపి నాయకులు కెల్ల త్రినాద్, కరుమజ్జి రాములప్పుడు, బద్రి భాస్కర నాయుడు, గుడారి పైడిరాజు, చందక పరశురామ్ రిశు ఎర్నాయుడు, ముల్లు సత్తిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికే విద్యా కమిటీలు

మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ

సారవకోట, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: సారవకోట మండలం గుమ్మపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షులుగా శ్రీమతి హనుమంతు స్వప్న వెంకటరమణమూర్తి, ఉపాధ్యక్షులుగా కొంగరపు హైమావతి భాస్కర్ ను ఏకగ్రీవంగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన సభ్యులను ఎన్నుకోవటం జరిగింది.నూతన కమిటీ ఎన్నికైన తరువాత కమిటీ ఆహ్వానం మేరకు పాఠశాలకు వెళ్లి నూతన కార్యవర్గ కమిటీని అభినందనలు తెలియజేయటం జరిగింది. కోఆప్షన్ సభ్యులుగా కత్తిరి వెంకటరమణ, హనుమంతు వెంకటరమణ ఏకగ్రీవం ఎన్నుకున్నారు మమ్మల్ని కోఆప్షన్ సభ్యులుగా ఎన్నికున్న తల్లిదండ్రుల కమిటీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన కత్తిరి వెంకటరమణ. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తూ విద్యా ప్రగతికి దోహదపడతామని తెలియజేశారు.

చోడవరం ఎంపీపీ పాఠశాల

విద్యా కమిటీ చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం

నరసన్నపేట, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం చోడవరం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాజాపు దమయంతి అధ్యక్షతన తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గూర్చి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా ఎస్ఎంసి సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. మరల 1.30 నిమిషాలకు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ను చేతులెత్తే పద్ధతి ద్వారా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికల్లో పాఠశాల చైర్మన్ చైర్మన్ గా అడపా సంతోష్ కుమార్ మరియు వైస్ చైర్మన్ గా బక్క లలిత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తధానంతరము నూతన చైర్మన్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశమునకు ఎస్ఎంసి సభ్యులు తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ పెద్దలు అడపా రజనీకాంత్ ఉపాధ్యాయులు జి శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్ అడపా సౌమ్య మహిళా సంఘ అధ్యక్షురాలు ఏఎన్ఎం తదితరులు హాజరయ్యారు.

జేఎన్టీయూలో చట్ట వ్యతిరేక బదిలీలు

-విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం
-జనసేన నేత గురాన అయ్యలు

విజయనగరం బ్యూరో, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మహాకవి , సంఘసంస్కర్త గురజాడ అప్పారావు పేరిట ఎంతో ప్రతిష్టాత్మకంగా 2021 లో నెలకొల్పిన జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాలయం గత వైకాపా ప్రభుత్వ చర్యలతో తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు. గురువారం ఆయన మీడియా తో మాట్లాడుతూ జేఎన్టీయూ కాకినాడ కి అనుబంధ కళాశాలగా ఉన్నటువంటి యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విజయనగరం యూనివర్సిటీ హెరీదా కల్పిస్తూ గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఆక్ట్ నెంబర్ 30 ఆఫ్ 2008 ను సవరణ చేసి జేఎన్టీయూ అమెండ్మెంట్ యాక్ట్ 22 ఆఫ్ 2021 ద్వారా జేఎన్టీయూ జీవీ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, పేరు కి విశ్వవిద్యాలయం అయితే ఏర్పాటు చేశారు కానీ దానికి సమకూర్చవలసిన నిధులు, బోధన , బోధనేతర సిబ్బంది నియామకాలు ఏమి చేపట్టకుండా తీవ్రమైన నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఈ విశ్వవిద్యాలయానికి కావలసిన వసతులు సమకూర్చకపోగా అక్కడ నియమితులైనటువంటి బోధన, బోధనేతర సిబ్బందిని చట్ట వ్యతిరేక బదిలీలు చేశారని ఆరోపించారు. 2012వ సంవత్సరంలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విజయనగరంకు మాత్రమే నియమితులైనటువంటి 41 మంది బోధనా సిబ్బందిలో 21 మంది బోధన సిబ్బందిని , ఆరుగురు బోధనేతార సిబ్బందిని సవరణ చట్టం 22 ఆఫ్ 2021కి వ్యతిరేకంగా దొడ్డి దారిన జేఎన్టీయూకే కాకినాడకు గత పాలకాలు తరలించడం దారుణమన్నారు. ఈ వ్యవహారం మొత్తం పూర్వ ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్ర రెడ్డి ప్రోద్బలంతో, జెఎన్టియుకే కాకినాడ పూర్వ ఉపకులపతి జివిఆర్ ప్రసాద్ రాజు చేసినట్లు ఆరోపించారు. ఈ వ్యవహారం మొత్తం గత ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమ చంద్రారెడ్డి కనుసన్నల్లో జరగటంతో ఈ విషయమై ఎంత మొరపెట్టుకున్నా ఉన్నత విద్యా మండలి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందన్నారు. సవరణ చట్టం 22 ఆఫ్ 2021 ప్రకారం బోధన , బోధనేతర సిబ్బంది బదిలీల గురించి ఎటువంటి నియమాలు లేనప్పటికీ ఈ బదిలీల వ్యవహారం అడ్డగోలుగా చేశారన్నారు. ఇందుకు గాను కోట్ల రూపాయలు చేతులు మారినట్లు ఆరోపణలు వున్నాయన్నారు. ఇలా జెఎన్టియు జీవి విజయనగరం యూనివర్సిటీ నుంచి జెఎన్టియుకె కాకినాడ యూనివర్సిటీకి బదిలీ అయినటువంటి బోధనా సిబ్బంది జేఎన్టీయూ జీవీ నుంచి ఎటువంటి రిలీవింగ్ ఆర్డర్ తీసుకోకుండానే జేఎన్టీయూకే కాకినాడలో చేరారన్నారు. 41 మంది బోధన సిబ్బందిలో 21 మంది బోధన సిబ్బందిని జేఎన్టీయూకే కాకినాడకి తరలించటం ద్వారా జెఎన్టియు జీవి లో చదువుతున్న వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్తు గాలికి వదిలేశారన్నారు. జేఎన్టీయుజీవీ లో ఏడు బి. టెక్ కోర్సులు , ఎనిమిది ఎం. టెక్ కోర్సుల్లో 2000 విద్యార్థులు చదువుతున్నారని, జేఎన్టీయూ విజయనగరంలో కొన్ని బ్రాంచిలలో అసలు రెగ్యులర్ టీచింగ్ ఫాకల్టీ లేరన్నారు. సివిల్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ , ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో అసలు ఫాకల్టీ లేరన్నారు. అలాగే ఇంగ్లీష్ సబ్జెక్ట్ టీచ్ చేయటానికి అసలు రెగ్యులర్ టీచర్స్ లేరన్నారు బోధనా సిబ్బంది లేకపోవడంతో విద్యార్థి సంఘాలు కూడా త్వరలో ఆందోళనకు దిగడానికి సిద్ధమవుతున్నారన్నారు. ఈ చట్ట వ్యతిరేక బదిలీల వ్యవహారం పై ప్రభుత్వ పెద్దలు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి వెనుకబడిన ఉత్తరాంధ్రలో స్థాపించబడిన ప్రతిష్టాత్మక జేఎన్టీయూజీవి విశ్వవిద్యాలయంలో చదువుతున్న వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేకూర్చి , విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆసుపత్రిలోగైనిక్, కార్డి, న్యూరాలజిస్టులను నియమించాలి

-సూపర్ స్పెషాలిటీ పనులు త్వరితగా పూర్తి చేయాలి -జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల నిర్మించాలి -ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఏ అజశర్మ డిమాండ్

పార్వతిపురం రూరల్, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అలాగే ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టింగ్ త్వరగా భర్తీ చేయాలని ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ ఏ.అజశర్మ అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా జిల్లా ఆసుపత్రులను సందర్శించారు. పలు వార్డుల్లో ఉన్న రోగులను కలిసి వాళ్ల సమస్యలతో పాటు భోజనం మెనులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందిని వర్కర్లను ఆస్పత్రి పరిస్థితులపై ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి మెడికల్ సూపర్నెంట్ బి వాగ్దేవిని కలిసి వైద్య అభివృద్ధికి చేపడుతున్న కృషిపై చర్చించారు. ఉత్తరాంధ్రలో పేదలకు వైద్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రులలో పార్వతీపురం ఒకటని, ఇందులో 50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా తెచ్చిదిద్దారని, జిల్లా ఏర్పాటు అనంతరం దీన్ని జిల్లా కేంద్రియ ఆసుపత్రిగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నేటికీ మూడేళ్లు గడుస్తున్న ఎటువంటి అభివృద్ధి లేదని ఆరోపించారు. వాతావరణ పరిస్థితులు మారుతున్న క్రమంలో రోగుల సంఖ్య రోజురోజుకి గణనీయంగా పెరుగుతుందని, ఒక పడకపై ఇద్దరు చొప్పున రోగులు ఉండడం చాలా దౌర్భాగ్యమని అన్నారు. కొన్ని వార్డులలో శుభ్రత లేదని పెచ్చులు ఊడిపోయే గచ్చులు, మెస్సులులేని కిటికీలతో చాలా అధ్వాసంగా ఉందని, టాపులు లీకై చాలా వృధాగా నీరు పోతున్నాయని తెలిపారు. ఒక రోజుకి 250 నుండి 300 వరకు వస్తున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది కొరత చాలా ఎక్కువగా ఉందని, ఉన్న 32 మందిలో ముగ్గురే రెగ్యులర్ సిబ్బంది ఉండడం అన్యాయమని వాపోయారు. సాంకేతిక అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో డోలీల మోతలతో గర్భిణీ మహిళలు బాధపడటం బాధాకరమని, వెంటనే వాటికి తగిన చర్యలు చేపట్టాలని, రోజుకు మూడు వంతులలో గర్భిణీ స్త్రీలే వస్తున్నారని, కానీ గైనిక్ వైద్యులు మాత్రం ఇద్దరే ఉన్నారని, వెంటనే మరి కొంతమంది నియమించాలని కోరారు. జిల్లా కేంద్ర ఆస్పత్రి మరింత అభివృద్ధి జరగాలంటే పేదలకు చేరువలో మెరుగైన వైద్య అభివృద్ధి కొరకు గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్, న్యూరాలజిస్టులను నియమించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రులో రక్తనీతి కేంద్రాలు లేకపోవడం చాలా దౌర్భాగ్యమని, గిరిజనులు మహిళలు, చిన్నారులు రక్తహీనతతో అనేక రకాలుగా బాధపడుతున్నారని వెంటనే కురుపం, పాలకొండ, పార్వతిపురం సాలూరు కేంద్రీ ఆసుపత్రులలో రక్త నిధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను త్వరితగా పూర్తి చేయాలని, సాంకేతిక వైద్య పరికరాలతో అభివృద్ధి చేపట్టాలని అన్నారు. వైద్య కళాశాల ప్రతిపాదనలు ప్రకటనలకే మిగిలాయని, వెంటనే దాన్ని స్థల పరిశీలన చేపట్టి పనులు ప్రారంభించాలని, నర్సులు, స్వావెంజర్స్, వైద్య సిబ్బందులను, మెరుగైన వైద్యులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ఆ పార్టీ నాయకులు ఉన్నారు.

ఆశావహ జిల్లా లక్ష్యం సాధించాలి

పార్వతీపురం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఆశావహ జిల్లాలో భాగంగా నీతి ఆయోగ్ లక్ష్యం సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం నీతి ఆయోగ్ అధికారులు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. నీతి ఆయోగ్ సూచించిన లక్ష్య సాధనలో జిల్లాలు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ అక్టోబరు 6వ తేదీ నాటికి సమగ్రమైన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. నీతి ఆయోగ్ నిర్దేశించిన సూచికలు అన్నిటిలో మంచి ఫలితాలు సాధించింది, ఆశావహ జిల్లాలలో ఆదర్శంగా ఉండాలని ఆయన చెప్పారు. ఆశావహ జిల్లా సూచికలు సాధించడానికి అనేక అంశాలు దోహదం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. సంపూర్ణ పోషణ, నైపుణ్య అభివృద్ధి, ప్రకృతి వ్యవసాయం తదితర రంగాల్లో గణనీయమైన అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. సాధ్యమయ్యే ప్రతి అంశాన్ని గుర్తించి మంచి ప్రణాళిక తయారు చేసి, ఆశావహ జిల్లాగా ప్రగతి సాధించగలమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర రాజు, వైద్య ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి ఎం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

73 పాఠశాలలకు విద్యా కమిటీల ఎన్నికలు

-55 ఏకగ్రీవం 13 కి ఎన్నికలు 5 వాయిదా
-ప్రశాంతంగా ఎన్నికలు: ఎం ఈ ఓ శేఖర్

మెరకముడిదాం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మెరకముడిదాం మండలం లో గల మొత్తము 73 పాఠశాలల గానూ, 68 పాఠశాలల విద్యా కమిటీలకు ఎన్నికలు జరిగాయి. కాగా 5 పాఠశాలలో ఎన్నికలు కోరం లేక వాయిదా పడినట్లు మండల విద్యాశాఖాధికారి 1 చంద్ర శేఖర్ తెలిపారు. ఓ 73 పాఠశాలలకు గానూ,53 ప్రాథమిక పాఠశాలలు,6 అప్పర్ ప్రైమరీ స్కూల్ లు,9 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు 1 ఎపి మోడల్ స్కూల్,1 కస్తూరి భా పాఠశాల ఉన్నవి. ఇందులో 53 పాఠశాలల విద్యా కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి.13 ఎన్నికలు ద్వారా విద్యా కమిటీలను ఎన్నుకొన్నారు. 5 పాఠశాలలకు కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయి. సాతాంవలస లో- 2 ఎంపిపియస్, జడ్పి హెచ్ యస్, ఉత్తరావల్లి లో- 2 ఎంపీపీ యస్, జడ్పి హెచ్ యస్, భీమవరం ఎంపీ పీ యస్ పాఠశాలలు ఎన్నికలు కోరం లేక వాయిదా పడ్డాయి.ఇదిలా ఉండగా, భైరిపురం బాదం. పెంటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. ఈ ఏక గ్రీవ ఎన్నికలో భైరిపురం ఉన్నత పాఠశాలకు చైర్మన్, వైస్ చైర్మన్ లుగా తాడ్డి. వెంకట రమణ, రెడ్డి. శ్రీదేవి, అలాగే గర్భాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు ఆలుబిల్లి.నారాయణ, బూటి,శ్రీదేవిలు ఎక్కగ్రీవంగా ఎన్నిక అయినట్లు గర్భాం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, యస్.యస్ ఆచార్యులు రాంబాబు మాష్టారు, భైరిపురం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఈశ్వర రావులు తెలిపారు.ప్రశాంత ఎన్నికలకు సహకరించిన తల్లి దండ్రులు కు వారు కృతజ్ఞతలు తెలిపారు.గురువారం జరిగిన ఎన్నికల పర్యవేక్షణ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జడ్పీ సిఈఓ రాజకుమార్, ఎం ఈ ఓ లు, చంద్ర శేఖర్, ధర్మ శ్రీను, మండల రెవెన్యూ అధికారి రఫీజ్ రాజా, ఎంపిడిఓ పావని, క్లస్టర్ లెవెల్ లో సిఆర్ ఎంటి లు, పాల్గొన్నారు. బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ బి. లోకేశ్వర రావు ఎన్నికలో ఎటువంటి అల్లర్లు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలును సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

మేనేజ్మెంట్ కమిటీలను అభినందించిన సుమన్

-పాఠశాలల అభివృద్ధికి కృషిచేయాలి ఎంపిటిసి సుమన్
-రావివలసలోని ఐదు పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలు

గరుగుబిల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: నూతనంగా ఎన్నికైన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీలు పాఠశాలల అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని రావివలస ఎంపీటీసీ సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) కోరారు. మండల పరిధి లోని రావివలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, వైస్ చైర్మన్ గా గుగ్గర శంకర్రావు, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠ శాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా బొత్స అరుణ ,వైస్ చైర్మన్ గా బొత్స కిషోర్ లు ఎన్నికయ్యారు. అదే విధంగా మండల పరిషత్తు ప్రాథ మిక ఉన్నత పాఠశాల స్పెషల్ స్కూల్ చైర్మన్ గా మడక బిందు, వైస్ చైర్మన్ గా మరడాన వాసుదేవ రావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యా రు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ లు, వైస్ చైర్మన్ లను ఎంపి టిసి సభ్యులు పాటు భరత్ కుమార్ తో పాటు తెలుగుదేశం పార్టీ నాయ కులు గొర్లి కిషోర్ తదితరులు అభి నందించారు.

కెంబూరికి మంత్రి కొండపల్లి నివాళి

విజయనగరం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మాజీ ఎంపి, మాజీ ఎంఎల్ఏ, టిడిపి సీనియర్ నేత కెంబూరి రామ్మోహనరావు మృతదేహం వద్ద, రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ శ్రద్ధాంజలి ఘటించారు. కెంబూరి మరణవార్త తెలిసిన వెంటనే గురువారం ఉదయం మంత్రి శ్రీనివాస్ చీపురుపల్లి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అతని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మంత్రి వెంట టిడిపి జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున, ఇతర నాయకులు ఉన్నారు.

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

విజయనగరం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: ప్రపంచ ఆదివాసీ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని, జిల్లా ఇన్‌ఛార్జి గిరిజన సంక్షేమాధికారి బి.రామానందం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగే ఈ ఉత్సవానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, ఇతర ప్రముఖులు, పలువురు అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

ప్రశాంతమైన వాతావరణంలో యస్‌యంసి ఎన్నికలు

మక్కువ, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మండలపరిధిలోని 85 పాఠశాలలకు గాను పాఠశాల యాజమాన్య కమిటీల (యస్.యం.సి) ఎన్నికలు ప్రశాంత మైన వాతావ రణంలో గురువారం సజావుగా జరిగాయి. నిబంధనలు ప్రకారం ఉదయం ఏడు గంటల నుండే విద్యార్థులు తల్లిదండ్రులు సంబందిత పాఠశాలల కు వెళ్ళి వివరాలను నమోదు చేయించుకున్నారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో ఎన్నికలు సజావుగా ముగిసాయి. మక్కువ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్పర్సన్ గా కోన ఈశ్వరరావు, వైస్ చైర్మన్ గా సొండి స్వర్ణ, ఏ వెంకంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్పర్సన్ గా పి రామారావు, వైస్ చైర్మన్ గా కే గణపతమ్మ, వెంకటబైరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్పర్సన్ గా పి రాము, వైస్ చైర్మన్ గా వి రాధ, శంబర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్పర్సన్ గా యస్ పార్వతీ, వైస్ చైర్మన్ గా డి భూలక్ష్మి, ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ గా శిష్ట భారతి, వైస్ చైర్మన్ గా డి శంకరరావులు ఎంపిక కాబడ్డారు. అత్యధిక స్థానాలలో వైసీపీ మద్దతు దారులు సుమారుగా 65 నుండి 70 స్థాణాలు వరకు విజయం సాధించాయి.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో 17 మందికి ఓటు హక్కు

అరకులోయ, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఉమ్మడి విశాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో అరకులోయ మండలం నుంచి 16 మంది ఎంపీటీసీలు, ఒక జెడ్ పి టి సి ఓటు హక్కు వినియోగించుకుంటారని స్థానిక ఎంపీడీవో చీపురుపల్లి.వెంకటేష్ తెలిపారు. స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆయన విలేకరులతో గురువారం మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 17 మంది గిరిజన ప్రజా ప్రతినిధులు ఓటు వేస్తారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 12 మంది ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నుంచి నలుగురు ఎంపీటీసీలు,వైసీపీకి చెందిన ఓ గిరిజన మహిళ జెడ్ పి టి సి ఓటు వేసేందుకు అర్హులని ఆయన చెప్పారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఓటర్ లిస్ట్ ప్రదర్శించడం జరిగిందన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాజకీయ పార్టీలు, సంబంధితశాఖల అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ పార్టీల నాయకుల విగ్రహాలు, ఫ్లెక్సీలు తొలగించాలని సిబ్బందిని ఆదేశించామన్నారు. రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయించినట్టు ఆయన చెప్పారు. రాజకీయ పార్టీల నాయకులంతా ప్రశాంత వాతావరణంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే విధంగా సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్నికల కోడ్ను పగడ్బందీగా అమలు చేయడంతో పాటు ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు ఆయన తెలిపారు. ఈనెల 30వ తేదీ శుక్రవారం ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ జరుగుతుందని, ఈ ఎన్నికలకు సంబంధించి వచ్చే నెల మూడవ తేదీ మంగళవారం ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎంపీడీవో చీపురుపల్లి.వెంకటేష్ చెప్పారు.

తలసముద్రం ప్రాథమికోన్నత పాఠశాల

చైర్మన్‌గా ముద్దపు భవాని

పోలాకి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: పోలాకి మండలం తలసముద్రం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యా కమిటీఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. విద్యా కమిటీ చైర్మన్ గా ముద్దపు భవాని, వైస్ చైర్మన్ గా నల్లబారికి అశోక్ కుమార్ ను ఎస్ఎంసి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేతులెత్తే పద్ధతి ద్వారా ఎన్ని

నేడు వారపు సంతను విజయవంతం చేయండి

యూనియన్ అధ్యక్షులు బాబురావు

ఆరిలోవ, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: జీవీఎంసీ, 9 వ వార్డు సంజయ్ గాంధీ కాలనీ, శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ సమీపంలో ప్రతి శుక్రవారం వారపు సంత పెడుతున్నట్లు వారపు సంత యూనియన్ అధ్యక్షులు బాబురావు తెలిపారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ శివారు గ్రామాల ప్రజలందరి కీ ఇంటికి కావలసిన వస్తువులు దూరంగా వెళ్లకుండా అన్ని వస్తువులు అందు బాటు ధరలో ఉండే విధంగా సంతలో పెడతామని అన్నారు. సిటీలో ప్రతిరోజు ఒక్కొక్క చోట పెడుతున్నామని, అదేవిధంగా సంజయ్ గాంధీ కాలనీ పోలమాంబ ఆలయం సర్వీస్ రోడ్ లో నేటి నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ సంతకు అందరూ వచ్చి కొనుగోలు చేసి విజయవంతం చేస్తారని కోరారు.

గంగవరం అక్రమ గ్రావెల్ తవ్వకాలపై మైన్స్ ఉక్కుపాదం

అక్రమ మైనింగ్ అరికట్టేందుకే రెగ్యులర్ చెకప్

అనకాపల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: జిల్లాలో సబ్బవరం మండలం గంగవరం ప్రాంతంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలపై అనకాపల్లి మైన్స్ అధికారులు ఉక్కుపాదం మోపారు. ప్రతిరోజూ రూట్ మ్యాప్ చేకింగ్ చేస్తూ దొరికిన వాహనాలను వరుసగా సీజ్ చేస్తున్నామని అనకాపల్లి మైన్స్ అర్ఐ స్వాతి అన్నారు. గంగవరం గ్రామం నుండి వస్తున్న గ్రావెల్ వెహికల్ నీ బ్రిడ్జి దగ్గర గురువారం పట్టుకుని కూర్మన్నపాలెం బస్ డిపోలో పెట్టి సీజ్ చేశామని అన్నారు. తదుపరి అనకాపల్లి మైన్స్ ఏడీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు జరిమానా విధిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గంగవరం గ్రామంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలపై దృష్టి సారించామని, ఆ ఏరియాలో వరుసగా చెకింగ్లు నిర్వహిస్తూ వచ్చిపోయే ప్రతి వాహనాలను నిత్యం చెకింగ్ చేస్తున్నామని, అక్రమంగా మట్టి, గ్రావెల్ తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

అంతర్జాతీయ బాక్సింగ్ పోటీలకు విశాఖ క్రీడాకారుడు

క్రీడల్లో దూసుకుపోతున్న సిద్దార్థ్ గౌతమ్ఘ

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: భారత్ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2, 3, 4వ తేదీల్లో హర్యానా రాష్ట్రం రోహతక్‌లో జరిగిన జాతీయ పోటీల్లో విజయనగరం జిల్లా మెంటాడ మండలం, బడేవలస గ్రామానికి (ఎస్‌వీబీసీ క్లబ్) చెందిన నగర సిద్దార్థ్ గౌతమ్ అనే యువకుడు వెల్టర్ వెయిట్ విభాగంలో బంగారు పతకం సాధించాడు. అంతేకాకుండా అక్టోబర్‌లో నేపాల్‌లో జరగనున్న అంతర్జాతీయ పోటీలకు కూడా ఆయన అర్హత సాధించాడు. గౌతమ్ తండ్రి శివానంద్ ఓ బ్యాంకులో పని చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్‌వీబీసీ బాక్సింగ్ క్లబ్ కోచ్ సంపంగి మణికుమార్, సంఘం అధ్యక్షుడు చెల్లుబోయిన గోవింద్, క్లబ్ సభ్యులు గౌతమ్‌కు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఇరుపార్టీల ఐక్యతతో పద్మనాభం మండలంలో ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

కోరంలేక అనంతవరం,కొవ్వాడ గ్రామాలలో నిలిచిపోయిన ఎన్నికలు

పద్మనాభం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మండలంలో పలు గ్రామాలలో ఇరుపార్టీ నాయకుల ఐక్యతతో గురువారం మండల విద్యాశాఖ అధికారులు పలు పాఠశాలలో నిర్వహించిన పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. దీంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే అనంతవరం, కొవ్వాడ గ్రామాలలో కోరం లేక ఎన్నికలు నిలిచిపోయినట్లు ఎం ఈ ఓ. బాబూలాల్ చెప్పారు. పాఠశాలలో రాజకీయ జోక్యం ఉండకూడదనే సదుద్దేశంతో వైసీపీ నాయకులు పోటీకి రాకపోవడంతో ఆరెండు గ్రామాలు తప్ప అన్ని గ్రామాలలో ఈ ఎన్నకలు ఏకగ్రీవంగా జరిగాయి. అయితే అయినా గ్రామంలో వైసీపీ నాయకులు మామిడి శివ, కోరాడ పాపారావు పోటీకి దిగడంతో జరిగిన ఎన్నకలలో సభ్యులు ,చైర్మన్ గా గొడ్డు రమణమ్మ,వైస్ చైర్మన్ గా కోరాడ పైడిరాజులు ఎన్నికయ్యారు. అయితే టీడీపీ నాయకులు అయినాడ గ్రామంలో ఒక వికలాంగ విద్యార్థి బానూ ప్రసాదు విషయంలో అభ్యంతరం తెలపడంతో పోలీసులు రంగ ప్రవేశం చేయడం వల్ల ఎన్నిక సజావుగా జరిగింది. దీంతో హెచ్ ఎం గణేష్ ఊపిరిపీల్చుకున్నారు.

నేరస్తులపై ప్రత్యేకంగా నిఘా ఉండాలి

పార్వతిపురం, ఆగస్టు 8. మేజర్ న్యూస్: నేర చరిత్ర కలిగిన ప్రతి ఒక్క నేరస్తులపై పోలీసుల ప్రతినిత్యం ఉండా లని అప్పుడే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. జియ్యమ్మవలస, చినమేరంగి పోలీస్ స్టేషన్ లను గురువారం అయినా ఆకస్మికంగా సందర్శించా. తనిఖీలలో భాగంగా పోలీసు స్టేషన్ లోని రిసెప్షన్ కేంద్రం, రికార్డుల నిర్వహణ,ప్రాపర్టీ భద్ర పరిచే గదులు, కంప్యూటర్, సిబ్బంది విశ్రాంతి గదులును మరియు పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పలు ముఖ్యమైన రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి,రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు,పనితీరును ఆరాతీశారు.పెండింగ్ కేసులు పై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి గంజాయి,నాటుసారా అక్రమ రవాణాలు అరికట్టాలని,అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్ చుట్టుపక్కల పరిశరాలు పర్యవేక్షిస్తూ,భద్రతా ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని అధికారులకి తగు సూచించారు. విపరీతంగా పోలీస్ స్టేషన్ తో పాటు పాలకొండ పోలీస్ ఆఫీసర్ పాల్గొన్నారు.

వైసీపీ అరాచకాలే ఆ పార్టీని పాతాళానికి తొక్కాయి

-వంశీకృష్ణకు మేయర్ స్థానం ఇస్తానని చెప్పి మోసం చేశారు -అందుకే.. జీవీఎంసీ కౌన్సిల్ ఎన్నికలలో వైసిపి ఓటమిలో వంశీకృష్ణ కీలక పాత్ర

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచక పనులే పాతాళానికి తొక్కేశాయని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ వ్యాఖ్యానించారు. గురువారం ఉదయం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ కలిసి అభినందించారు. సార్వత్రిక ఎన్నికలలో కేవలం 11 స్థానాలకే పరిమితమైన వైసిపి జీవీఎంసీ స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది అన్నారు. వైసిపి పుట్టుకే అక్రమాలు, అరాచకాలు పుట్టుగానే వ్యాఖ్యానించారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ అని ప్రస్తావించారు. వైసీపీని నమ్ముకుని తన ఆస్తులను కూడా అమ్ముకున్న వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ కు జీవీఎంసీ మేయర్ స్థానం ఇస్తానని చెప్పి మోసం చేశారని ప్రస్తావించారు. వైసిపి అరాచకాలు, అన్యాయాలు భరించలేక వంశీకృష్ణ ఆ పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారన్నారు. వంశీకృష్ణ లో ఉన్న కసి ఆక్రోసంతోనే .. వైసిపి పతనమైందన్నారు. వైసిపికి చెందిన కార్పొరేటర్లు కూటమిలో చేరడం, అనుకూలంగా ఓటు వేయడం వెనక వంశీ అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించారని రామ్ వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితులలో రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా వైసీపీకి ఘోర పరాభావం తప్పదని జోస్యం చెప్పారు. ఇప్పటికైనా ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల అభ్యర్థిగా వైసిపి తరపునుంచి బరిలోకి దిగిన బొత్స సత్యనారాయణ.. ఘోర ఓటమికి ముందే పోటి నుంచి తప్పుకోవాలని హెచ్చరించారు. ప్రజలు సార్వత్రిక ఎన్నికలలో, అదే విధంగా కార్పొరేటర్లు జీవీఎంసీ స్థాయి సంఘం ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పారని.. ఎమ్మెల్సీ ఎన్నికలలో కూడా జడ్పిటిసిలు, ఎంపీటీసీలు వైసీపీకి బై బై చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

కరాటే ఛాంపియన్‌ను అభినందించిన చింతకాయల

పరవాడ, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: గుజరాత్ వాడో ర్యూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన18 వ ఇండిపెండెన్స్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో విజయం సాధించిన అప్పలరాజు ను ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ చింతకాయల సూజాత ముత్యాలు అభినందించారు.ఇ నెల ఆగస్టు 3,నుండి 4 వ తేదీల్లో జరిగిన సామా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వడోదర గుజరాత్ లో వాడో- ర్యూ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 18 వ ఇండిపెండెన్స్ ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ లో భాగంగా 14 రాష్ట్రాలకు చెందిన 1044 మంది విద్యార్థులు 116 విభాగాలలో పాల్గొన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ వాడో-ర్యు స్పోర్ట్స్ కరాటే డో కి చెందిన విశాఖపట్నం జిల్లా కింగ్ ఆఫ్ కరాటే ఛాంపియన్స్ డోజో చెందిన 10 మంది విద్యార్థులు పాల్గొని, 5 స్వర్ణ పతకాలు, 2 రజత పతకాలు, 1 కాంస్య పతకం ,అదేవిధంగా వరల్డ్ కరాటే ఫెడరేషన్ చేత గుర్తింపు పొందిన 7 అరవాజీ కరాటే యూనిఫారం సాధించి వారి సత్తా చాటారు.ఇందులో -67 కేజీల సీనియర్ పురుషుల విభాగానికి చెందిన స్వర్ణపతక విజేత న్యూపోర్ట్ లా అండ్ ఆర్డర్ పోలీసు స్టేషన్ కి చెందిన కానిస్టేబుల్ అర్జిల్లి అప్పలరాజు ముత్యాలమ్మ పాలెం గ్రామ పంచాయతీకి చెందడం గమనార్హం. ఈ టోర్నమెంట్ కి అప్ప లరాజుకు ఆర్థిక సహాయం చేసిన ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయి తీ సర్పంచ్, రాష్ట్ర పంచాయతీ రాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు ,ఉమ్మడి జిల్లా పంచాయతీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, చింతకాయల సుజాత ముత్యాలు పూర్తిఖర్చులు స్పాన్సర్‌షిప్ అందించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ పాలెం గ్రామపంచా యతీ సర్పంచ్ చింతకాయల సుజా త ముత్యాలు మాట్లాడుతూ, జాతీయ స్వర్ణ పతక విజేత కానిస్టేబుల్ అప్పలరాజు ని, చీఫ్ కోచ్ శిహన్ సీ ఎచ్ శ్రీనివాసరావుని అభినందిం చారు .భవిష్యత్తులో ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ తరుపు నుండి ఎటువంటి సహాయం అయినా సరే అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

నార్కోటిక్ డాగ్‌తో తనిఖీలు ముమ్మరం చేసిన పట్టణ పోలీసులు

ఉన్నతాధికారుల ఆదేశాలతో డివిజన్ మొత్తం తనిఖీలు

నర్సీపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు నర్సీపట్నం పోలీస్ సబ్ డివిజన్ లో నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు ముమ్మరం చేశామని నర్సీపట్నం సీఐ బి హరి వెల్లడించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అనకాపల్లి జిల్లాలో నార్కోటిక్స్ గుర్తించడంలో ప్రత్యేక శిక్షణ పొందిన రెండు నార్కోటిక్స్ డాగ్స్ నర్సీపట్నం పోలీస్ సబ్ డివిజన్ లో ఉన్నాయన్నారు. సుమారు 50 మీటర్ల దూరం నుండే నార్కోటిక్స్ వాసనను పసిగట్టి, గుర్తించగల సామర్థ్యం ఈ డాగ్స్ కు ఉందన్నారు. గంజాయి తదితర అన్ని రకాల మాదకద్రవ్యాలను ఈ డాగ్స్ పసిగట్టగలవన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టులే కాక వివిధ ప్రదేశాలలోనూ వీటి సేవలను వినియోగించుకుంటున్నామన్నారు. ఇప్పటివరకు చెక్ పోస్టుల వద్ద నార్కోటిక్ డాగ్ లు గుర్తించడం వల్ల ఐదు నుండి ఏడు నార్పోటిక్స్ కేసులు రిజిస్టర్ చేసామన్నారు. ఇకనుండి ప్రతిరోజు సబ్ డివిజన్ లోని ఒక్కో పోలీస్ స్టేషన్ పరిధిలో నార్కోటిక్స్ డాగ్స్ తో తనిఖీలు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం నుండే ఈ తనిఖీలు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సైలు సుధాకర్, ఉమామహేశ్వరరావు, నాతవరం ఎస్సై రామారావు పాల్గొన్నారు.

బోటు ప్రమాదంలో యజమానిని ఆదుకోవాలి

మత్స్యకారుల్ని కలిసి ఓదార్చిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఆర్కే బీచ్ వద్ద గురువారం ప్రమాదానికి గురై మునిగిన ఫిషింగ్ బోటు (నంబర్ 529) యజమానుల్ని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కలిసి ధైర్యం చెప్పారు. ప్రమాదానికి గల వివరాల్ని ఆయన స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడి, నష్ట పరిహారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో బోటు యజమాని వాసుపల్లి రాజు, ఎల్లయ్య, జనసేన పార్టీ అధ్యక్షుడు గరికిన రవి, స్థానిక మత్స్యకారులు పాల్గొన్నారు.

వాసుపల్లితో 30వ వార్డు వైసిపి శ్రేణులు భేటీ

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: దక్షిణ నియోజకవర్గం 30వ వార్డు వైసిపి శ్రేణులు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ తో గురువారం ఉదయం ఆశీలమెట్ట కార్యాలయంలో భేటీ అయ్యారు. పార్టీ పరమైన అంశాలు పట్ల చర్చించారు. దక్షిణ నియోజకవర్గంలో 30 వ వార్డు నుండి నిజమైన సేవ చేసే వైసీపీ శ్రేణులు అంతా వాసుపల్లి గణేష్ కుమార్ వెంటే ఉంటామని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న లేకున్నా పార్టీని నడిపించుకునేలా వాసుపల్లి గణేష్ కుమార్ తోనే పనిచేస్తామని వారంతా ముక్తకంఠంతో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 30 వార్డు వైసిపి ముఖ్య నాయకులు దశమంతుల మాణిక్యాలరావు, దశమంతుల చిన్ని, రవితేజ, రాము, దిలీప్, రామలక్ష్మి, వేణు, గౌస్, సాదబ్ పాల్గొన్నారు.

ముస్లింలతో విడదీయని బంధం

మక్కా టూర్ కి రూ. 5,000 ఆర్థిక సాయం చేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: దక్షిణ నియోజకవర్గం 39 వ వార్డుకు చెందిన షేక్ మహమ్మద బేగం (70) మక్కా టూర్ ఖర్చులకు మాజీ ఎమ్మెల్యే, దక్షణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5000 ఆర్థిక సహాయం చేశారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాలయంలో గురువారం సౌదీ అరేబియా లో ఉన్న మక్కాలో ఉమ్మర చేయడానికి వెళ్తున్న ఆమె ముందుగా వాసుపల్లి గణేష్ కుమార్ ని కలిశారు.

ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండి పుట్టి పెరిగిన పాత పట్టణం ప్రాంతంలో ముస్లింలతో తనది విడదీయరాని బంధం ఏర్పడిందన్నారు. 70 ఏళ్ల వయసులో అల్లా ప్రార్థన కోసం వెళుతున్న షేక్ మహబూబా బేగం ప్రయాణం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి దక్షిణ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు ముజీబ్ ఖాన్, షకీల్, అనీజ్, లేకత్, చిన్ని, గనగళ్ల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

అవయవదానం అవార్డు పట్ల ప్రశంస

రాష్ట్ర కోఆర్డినేటర్ రాంబాబు అభినందించిన కలెక్టర్

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జీవన్ ధాన్ పథకం పై జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంద్ర ప్రసాద్ కోరారు. జాతీయ అవయువదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల ఢిల్లీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమావేశ మందరంలో ప్రత్యేక కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వానికి లభించిన జీవన్‌ధాన్ అవార్డును రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు స్వీకరించారు. ఈ సందర్భంగా నే గురువారం జీవన్దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె రాంబాబు విశాఖ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి అవార్డును అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి అవయవ దానం పై ప్రజలకు అవగాహన కల్పించడంతో అత్యవసర పరిస్థితుల్లో పలువురికి ప్రాణదానం చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. దేశంలోనే తొలిసారి ఆంధ్ర రాష్ట్రానికి జీవన్దాన్ అవార్డు లభించడం పట్ల డాక్టర్ రాంబాబు చేస్తున్న కృషిని కలెక్టర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా ఏపీ జీవన్‌ధాన్ కో-ఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో విద్యార్థి దశ నుంచి ప్రత్యేకంగా అవయువదానంపై ప్రజలకు అవగాహన కల్పించేలా కృషి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు ఆదేశాలను పాటిస్తూ ఈ పథకాన్ని మరింత పక్కగా అమలు చేస్తామన్నారు.

నేడు 33/11కేవి చిట్టివలస సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

తగరపువలస, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్ 3, విశాఖపట్నం ఆదేశాల మేరకు 11కేవీ చిట్టీవలస ఫీడర పై మెంటెనెన్స్ వర్క్ మరియు చెట్లు కొమ్మలు తొలగింపు కారణంగా నేడు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం15.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని చిట్టివలస ఏ. ఈ. ఓ ప్రకటనలో తెలిపారు. కొండపేట, పంప్ హౌస్ లైన్, జ్యూట్ మిల్ కోర్టర్స్, సంతపేట, గణేష్ తీయటర్ రోడ్, ఫుట్ బాల్ గ్రౌండ్ ఏరియా, సప్తగిరి లేఔట్ ఏరియా గల ప్రాంతాలకుకు విద్యుత్ సరఫరా లో అంతరాయము కలుగునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగ దారులు మాతో సహకరించవలసిందిగా కోరారు.

ఎన్ఎంఎంఎస్‌కు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా విద్యా శాఖ అధికారిణి వెంకట లక్ష్మమ్మ

అనకాపల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లాలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థుల నుండి 2024-25 విద్యా సంవత్సరంలో జరగనున్న నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష (ఎన్ఎంఎంఎస్) కొరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారిణి యం వెంకట లక్ష్మమ్మ గురువారం ఒక ప్రకటనలో కోరారు. ఈ పరీక్ష వ్రాయుటకు రాష్ట్రము లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, మండల పరిషత్ ప్రాథమికోన్న త పాఠశాలలు, వసతి సౌకర్యం లేని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ, కుటుంబ సంవత్సరాదాయం రూ. 3,50,000/- లోపు ఉన్న విద్యార్థు లు మాత్రమే అర్హులు అని అన్నారు. ఈ పరీక్ష డిసెంబర్ 8 న నిర్వహిస్తారని, పరీక్ష రుసుము ఓ.సి., బి.సి. విద్యార్థులకు రూ.100/-, యస్.సి., యస్.టి. విద్యార్థులకు రూ. 50/- చెల్లించాలని, ధరఖాస్తులను ఆన్లైన్ లో ఆగస్టు 5 వ తేది నుండి స్వీకరించబడునన్నారు. ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు సెప్టెంబర్ 6 చివరి తేది అని, పరీక్ష రుసుము చెల్లించుటకు సెప్టెంబర్ 10 చివరి తేది అని అన్నారు. పరీక్ష రుసుమును ఆన్లైన్ అప్లికేషన్ లో ఇవ్వబడిన ఎస్బిఐ కలెక్ట్ లింక్ ద్వారా మాత్రమే చెల్లించవలెనన్నారు. పూర్తి వివరములకు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కార్యాలయపు వెబ్ సైట్ www.bse.ap.gov.in నందు లేదా జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయంలో సంప్రదించాలని అన్నారు.

తాతాజీకి పుట్టినరోజు సందర్భంగా వివేకనంద ఆశ్రమానికి, బియ్యం, నిత్యవసర వస్తువులు వితరణ

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ప్రముఖ సంఘ సేవకులు, కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీ వంకాయల. తాతాజీ గారి పుట్టినరోజు సందర్భంగా, వివేకానంద సంస్థ సభ్యులు తాతాజీ గారికి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపి, ఆయనను శాలువాతో సత్కరించారు. తాతాజీ గారి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన నిమిత్తం బియ్యం, నిత్యవసర వస్తువులను వివేకానంద సంస్థ అనాథ ఆశ్రమమునకు అందజేశారు. ఈ సందర్భంగా తాతాజీ గారు మాట్లాడుతూ వివేకానంద సంస్థ వారు ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు అభినందించదగినవిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

మన్యం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు

పార్వతిపురం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మన్యం జిల్లాలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసా యి. సంబంధిత విద్యాశాఖ అధికారులు లెక్కల ప్రకారం జిల్లాలో గల 15 మండలాల్లో 15 98 పాఠశాల ఉండగా ,వీటిలో 15 80 పాఠశాలల్లో ఎన్నికలు సజావుగా గురువారం జరిగింది. గత వైసిపి పాలల్లో ఇదేవిధంగా స్కూల్ కమిటీ ఎన్నికల్లో ఎన్నో వివాదాలు చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి .అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎస్ఎంసి ఎన్నికలు జరగడంతో అటు విద్యాశాఖ అధికారులతో పాటు ఇది పోలీసు యంత్రం ఊపిరిపించుకున్నారు. జిల్లాలో ఉన్న బలిజిపేట మండలంలో మొత్తం 56 పాఠశాలలను 47 పాఠశాలకు ఎన్నికలు జరగా మిగిలిన 9 పాఠశాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. అలాగే భామిని మండలంలో రెండు జిఎం వలస మండలంలో రెండు , కురుపాం , వీర ఘట్టం ఒకటి , సీతానగరంలో మూడు పాఠశాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. .పలుచోట్ల ఎన్నికల్లో పాల్గొనేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో ,మరికొన్నిచోట్ల కోరం లేక ఎస్ఎంసి ఎన్నికలు వాయిదా వేస్తారు. ఏదేమైనా ప్రశాంతంగా ఎన్నికలు ముగియడం హర్షించదగ్గ విషయము .మిగిలిన 18 పాఠశాలకు ఉన్నతాధికారుల సూచనలు మేరకు మరోసారి ఎన్నికల నిర్వహిస్తామని సంబంధిత అధికారులు తెలియజేశారు.

డి.వి. రమణమూర్తి విశాఖపట్నం జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ జాయింట్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తించారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ జేడిగా కాకినాడ బదిలీపై వెళ్లారు. ఇప్పుడు జీవీఎంసీ అదనపు కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించి జిల్లాకు వచ్చారు
(విశాఖపట్నం - మేజర్‌న్యూస్)

అనిల్ నీరుకొండ హాస్పిటల్‌కి బైక్‌పై వచ్చిన వారికి హెల్మెట్ లేనిదే సెక్యూరిటీలోనికి రానివ్వడం లేదు

-యాజమాన్యం వారి విధానాలు మార్చుకోవాలి

-చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం

తగరపువలస, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: అనిల్ నీరుకొండ యాజమాన్యంవారు ఆదేశాలు మేరకు హాస్పిటల్ గేటు ముందు ఉన్న సెక్యూరిటీ వారు హాస్పటల్ కి బైక్ పై వచ్చిన వారిని హెల్మెట్ లేనిదే లోనికి వెళ్లరాదని, సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకారం అంటున్న సెక్యూరిటీ వారు,మరికొందరు అంటున్న వాదనలు సరైన పద్ధతి కాదు, దూర ప్రాంతాల నుండి హాస్పిటల్ కి వచ్చిన వారు చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. కావున అనిల్ నీరుకొండ యాజమాన్యం వారు నిర్ణయాన్ని మార్చుకొవాలి, హాస్పిటల్ కి వచ్చిన వారికి సౌకర్యం కల్పించండి అని చిట్టివలస జ్యూట్ మిల్ కాంగ్రెస్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పలరెడ్డి అన్నారు. ఏ హాస్పిటల్ కి లేని రూల్స్ అనిల్ నీరుకొండ ఆసుపత్రి వారు పెట్టడం విడ్డూరంగా ఉంది. వెంటనే ఈ రూల్ ఉపసవరించకపోతే ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహిస్తామని దల్లి అప్పలరెడ్డి తెలిపారు.

పాఠశాల అభివృద్ధికి కమిటీలు దోహదపడతాయి

భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పాఠశాల కమిటీలు ఆవశ్యకత చాలా ఉందని రెండో వార్డ్ కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి అన్నారు. గురువారం రాయపాలెం ఉన్నత పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు అందరు సౌజన్యంతో పాఠశాల కమిటీలు ఎన్నిక జరుగుతుందని ఈ కమిటీలు ద్వారా పాఠశాలను అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మానవనరుల శాఖ మంత్రి నారా లోకేష్, స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రజలు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలన ధ్యేయం

జి మాడుగుల, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: క్షయ వ్యాధి నిర్మూలన ధ్యేయంగా ఇంటి ఇంటికి బి సి జి టీకాలు వేసుకోవాలని అవగాహన కార్యక్రమం, 18 సంవత్సరాలు నిండిన వారికి టీకాలు వేసే కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో వైద్య సిబ్బంది నిర్వహించారు. క్షయ వ్యాధి అంటూ వ్యాధి అని , ఈ మహమ్మారిని తరిమెయ్యడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ముందుగా ఈ వ్యాధి పట్ల అవగాహన అవసరమని, ఏ వయస్సు లోని వారైనా ఈ టీకా వేయించుకోవచ్చని, అన్నారు. గర్భిణీలు, డయాలసిస్ చేయించుకునే వారు సైతం ఈ టీకా ను వేసుకోవచ్చని సూచించారు.మండల కేంద్రంలో క్షయ వ్యాధి త్వరగా వ్యాప్తి చెందటానికి అనువైన ప్రదేశాలు గుర్తించి అందులో పని చేసే ప్రతి ఒక్కరికీ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి ప్రకాష్, ఎ ఎన్ ఏం సుమిత్రా, పలువురు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రావికమతం మండల తహసీల్దార్‌గా మహేశ్వరరావు

రావికమతం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మండల నూతన తహసీల్దార్ గా ఎన్ ఏ మహేశ్వరరావు గురువారం బాధ్యతలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తూ శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. ఎన్నికలు ముగియడంతో తిరిగి మహేశ్వరావు నే ఎమ్మార్వో గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ కావడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశమైన ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి సిబ్బంది సహకారాలు అందించాలని కోరారు. ప్రభుత్వ ప్రాధాన్యతల అనుగుణంగా పనిచేయాలని సూచించారు.

ఐటిఐ మూడవ విడత కౌన్సిలింగ్ దరఖాస్తుల ఆహ్వానం

మర్రిపాలెం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఐటిఐ మూడో విడత కౌన్సిలింగ్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ పాత ఐటిఐ ప్రిన్సిపల్ జె.శ్రీకాంత్ బుధవారం తెలిపారు. గత రెండు కౌన్సిలింగ్లలో దాదాపు సీట్లన్నీ భర్తీకాగా ఇంకా అక్కడక్కడ మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నమన్నారు. అభ్యర్థులు దరఖాస్తులను ఆన్లైన్లో ఈనెల 26 లోగా పెట్టుకోవాలని తెలిపారు. 27 వ తారీకు లోగా ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలన్నారు.

మాస్ వినియోగదారులలో ఇ-కామర్స్ మీషో

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ మీషో తన స్మార్ట్ షాపర్ రిపోర్ట్ యొక్క మొదటి ఎడిషన్‌ను విడుదల చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు 2024లో దేశంలోని డైనమిక్ ఆన్‌లైన్ షాపింగ్ ట్రెండ్‌ల యొక్క సమగ్ర విశ్లేషణను అందిస్తోందని ఈ నివేదిక మారుతున్న అలవాట్లను అన్వేషిస్తుందని, మాస్ కస్టమర్ల అభిరుచులు, ప్రస్తుతం ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే జనాభాలో 80శాతం మంది ఉన్నారని గత 9 సంవత్సరాలుగా, మీషో దేశవ్యాప్తంగా మిలియన్ల మంది వినియోగదారులకు ఇ-కామర్స్‌ని అందుబాటు లోకి తెచ్చిందన్నారు. భారతదేశంలో అత్యధికంగా డౌన్‌లోడ్ చేయబడిన షాపింగ్ యాప్‌గా, మీషో యొక్క స్మార్ట్ షాపర్ రిపోర్ట్ విభిన్న వినియోగదారు ప్రాధాన్యతలపై సూక్ష్మ అంతర్దృష్టులను అందిస్తుందని భారతదేశంలోని భారీ వినియోగదారుల షాపింగ్ అలవాట్లను నిర్వచించే ట్రెండ్‌లపై వెలుగునిస్తుదన్నారు. 2024లో భారీ వినియోగదారులు ఎలా షాపింగ్ చేశారో క్యాప్చర్ చేసే కొన్ని కీలక హైలైట్‌లు ఇక్కడ ఉన్నాయన్నారు.

తాటితూరులో పొలంబడి కార్యక్రమం

భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మేలైన యాజమాన్య పద్ధతులు(గుడ్ అగ్రికల్చరల్ ప్రాక్టీసెస్)పాటిస్తూ పండిన పంటను అధిక ధరకు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ (ఎఫ్. పి. ఓ) ద్వారా అమ్ముకునే విధంగా రైతులకు పొలంబడి ద్వారా శిక్షణ ఇచ్చుటకు ఖరీఫ్ 24-25 సీజన్ కి గాను తాటితూరు గ్రామం ను ఎంపిక చేయటం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు 14 వారాల పాటు వారానికి ఒకరోజు చొప్పున ఈ శిక్షణ నిర్వహిస్తామని మండల వ్యవసాయాధికారి బి.శివ కోమలి తెలిపారు. ఇప్పటికే రైతులకు 50% రాయితీ లో విత్తన శుద్ధి మందు పంపిణీ చేసి, శుద్ధి చేయించినట్లుగాను మరియు , ఎంపిక చేసిన రైతుల పొలాల్లో మట్టి పరీక్షకు నమూనాలు సేకరించి విశాఖపట్నం ప్రయోగశాల కు పంపటం జరిగిందని తెలిపిరి. గురువారం శిక్షణ లో భాగంగా గ్రామంలో దమ్ములు, ఉడుపులు అవుతున్నాయి కనుక వాటికి సంబంధించి , మొదట నారు మడిలో నారు కట్టలను ఒకేమాదిరిగా చివర్లు త్రుంచి, అనంతరం మడిలో ఒక చివర కుంటకట్టి లేదా ఒక డ్రమ్ము లో అయినా ఆ పావు లీటర్ క్లోరోపైరిఫాస్ మందునుం 3-4 బకెట్లు నీటిలో కలిపి అందులో, చివర్లు త్రుంచిన నారు కట్టల వేర్లు మునిగేలా 10-15 నిముషాలుపాటు ఉంచి తర్వాత వాటిని ప్రధాన పొలంలో ఉడుపు చేయతం వల్ల ఆకుముడత,కాండం తొలిచే పురుగుల ఉధృతిని 20 రోజుల పాటు రాకున్నా చేసుకోవచ్చని తెలిపారు. అంతేకాకున్న కాలిబాటలు తీయటం వల్ల ఉపయోగాలని రైతులకి తెలిపిరి .కార్యక్రమంలో ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ సిబ్బంది రాజు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, వొరుపుల శ్రీను ,బత్తుల శ్రీను, పల్లంటి వెంకట రమణ, పల్లాంటి గోవింద, నక్క శివ ,చిన్న మిగతా రైతులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు

పార్వతిపురం రూరల్, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలకు జరిగిన ఎస్ఎంసి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఎక్కడ కూడా ఇటువంటి వివాదాస్పద సంఘటన జరగకుండా పోలీసులు అన్ని చర్యలు చేపట్టారు .ప్రభుత్వం ఇచ్చిన నిర్ణీత సమయంలోకే విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికలకు హాజరయ్యారు. ఇందులో భాగంగా మండల పరిధిలో గల పెదకొండ పెళ్లి హనుమాన్ నగరం మూలగా బందులు ఉన్నత పాఠశాలకు సంబంధించి ఎస్ఎంసి చైర్మన్ ఎన్నికలు సజావుగా జరిగాయని చెప్పాలి. పెదగొండపల్లి చైర్పర్సన్ గా చొక్కా రమేష్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోగా ఎమ్మార్ ఉన్నత పాఠశాలకు చిన్నమండపల్లి గ్రామానికి చెందిన రాముకు మద్దతు తెలిపారు అలాగే మిగిలిన పాఠశాలకు సంబంధించి కూడా ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి వీటితోపాటు ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో కూడా నిర్వహించారు ఎన్నికైన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమాణ స్వీకారం చేయించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదబొండపల్లి ప్రధానో పాధ్యాయులు. ఐ. గౌరి, ఉపాధ్యాయ సిబ్బంది కార్యదర్శి అమరపు సూర్యనారా యణ ఆధ్వర్యంలో ఎనిమిది తరగతులకు 24 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో చైర్మన్, వైస్ చైర్మన్ లను



ఎన్నుకోవడం అయ్యింది.

నూతనంగా ఎన్నిక కాబడిన సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తామని తెలిపారు.ఉపాధ్యాయులు శశిధర్ కుమార్, ఈశ్వరరావు, ప్రసాద్, చంద్రవదన, దావీదు, మహేష్ కుమార్, భవానీ, రామలింగ స్వామి, క్రిష్ణ మూర్తి, జనార్ధన రావు,రవికిషోర్, చంద్రకళ, ఇందిర శ్రీనివాసరావు దీప్తి రాణి పాల్గొన్నారు

ఏపీ మోడల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఛైర్పర్సన్‌గా జైరాజ్

విజయనగరం టౌన్, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్త ప్రభుత్వ విద్యా శాఖ ఎన్నికల్లో భాగంగా గురువారం విజయనగరం అయ్యప్ప నగర్ ఏపీ మోడల్ స్కూల్ లో నిర్వహించిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో సీనియర్ జర్నలిస్టు సీహెచ్ సింహాద్రి(జైరాజ్) ఛైర్పర్సన్ గా ఎన్నికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ రుక్సానా పర్వీన్ తెలిపారు. వైస్ ఛైర్పర్సన్ గా పి మాధవి ఎన్నికైనట్లు ఆమె పేర్కొన్నారు. ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా ఎన్నికలు ప్రజా స్వామ్య బద్ధంగా జరిగాయని తెలిపారు. ఆరు నుంచి పది తరగతుల్లో ఒక్కో తరగతి నుంచి ఇద్దరు మహిళలు, ఒక పురుషుడిని తల్లిదండ్రుల ఓటింగ్ ద్వారా ఎన్నుకోవడం జరిగిందన్నారు.

అలా ఐదు క్లాస్ ల నుంచి పది మంది మహిళలు, ఐదుగురు పురుషులతో కలిపి పదిహేను మంది సభ్యులతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక కాగా, ఆ బాడీ సభ్యులంతా కలిసి ఓటింగ్ ప్రక్రియ ద్వారా కమిటీ ఛైర్పర్సన్ గా సింహాద్రి జైరాజ్ ను, వైస్ ఛైర్పర్సన్ గా పి మాధవిని ఎన్నుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన తొలి సమావేశానికి స్థానిక కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ ముచ్చు లయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఆమె అభినందించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి, స్కూల్ అభివృద్ధికి కమిటీ ఉత్సాహంగా పని చేయాలని ఆమె సూచించారు. ప్రజా ప్రతినిధులుగా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి డివిజన్ ఇన్చార్జి పార్వతీ, వైసిపి డివిజన్ ఇన్చార్జి మచ్చు శ్రీనివాస్ రావు హాజరై కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందించారు.

అవగాహనతో క్యాన్సర్ దూరం: ఎమ్మెల్యే

పార్వతిపురం రూరల్, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: నీటి యుగంలో క్యాన్సర్ అనేది ప్రతి ఒక్కరిలో కనిపిస్తుందని అయితే దీనిని గుర్తించేందుకు ప్రజలు అశ్రద్ధ చేయకుండా త్వరగా మేల్కొని మనోధైర్యంతో ఎదుర్కోవాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన పెంపొందించుకుంటే క్యాన్సర్ ను దూరం చేయవచ్చని , స్థానిక క్యాంప్ కార్యాలయంలో గురువారం క్యాన్సర్ అవగాహన గోడ పత్రికలను ఆవిష్కరించారు. మారుతున్న జీవన విధానం ఆహారపు అలవాట్ల వల్ల క్యాన్సర్ విస్తరిస్తుం దని ప్రజలంతా అప్రమత్తమై తగు జాగ్రత్తలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. ప్లాస్టిక్ వాడకం జంక్ ఫుడ్, కల్తీఆహా రం, వాయు కాలుష్యం తదితర వాటివల్ల క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి అందుకు ప్రతి ఒక్కరూ కాలుష్యం నియం త్రణకు కృషి చేస్తూ సంప్రదాయ పంట ఉత్పత్తులను ఉపయోగిస్తూ ఆరోగ్యాన్ని

భద్రపరుచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పీహెచ్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి సింహాచలం సెక్రటరీ నడిమింటి గోపాల్ నాయుడు, తదితరులు ఉన్నారు.

ఇండియన్ బ్యాంక్ వాకథాన్

విశాఖపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: ఇండియన్ బ్యాంక్ 118వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని డిపాజిట్ల సమీకరణ కొరకు ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం విశాఖపట్నం వారు స్థానిక ఆర్కే బీచ్ రోడ్డు నందు గురువారం వాకథాన్ (కాలినడక) కార్యక్రమం నిర్వహించారు. ఈ వాకథాన్ కార్యక్రమాన్ని ఇండియన్ బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ పుర్బే ప్రారంభించారు. ఈ వాకథాన్ కార్యక్రమంలో స్థానిక ఇండియన్ బ్యాంక్ శాఖల మేనేజర్లు, సిబ్బంది పాల్గొని, బ్యాంక్ యొక్క సేవలను, బ్యాంక్ నందు లభిస్తున్న వివిధ రకాల డిపాజిట్లు వగైరాకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందచేసారు.,డిపాజిట్ల గురించి వివరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ జోనల్ మేనేజర్ అవదేష్ కుమార్ పుర్బే మాట్లాడుతూ, ఇండియన్ బ్యాంక్ పూర్వ చరిత్రను, బ్యాంక్ అందిస్తున్న సేవలు, ఇతర కార్యకలాపములు గురించి తెలియచేసారు. బ్యాంక్ జోనల్ కార్యాలయం సామాజిక బాధ్యతలో భాగంగా చేపట్టిన మొక్కలు నాటటం (ప్లాంటేషన్) వంటి కార్యక్రమాలు గురించి వివరించారు. ఖాతాదారుల అవసరాలకు ఆర్థిక సహాయం అందించుటకు మద్దతును, ఉత్తమ పెట్టుబడి మార్గాలను కల్పించుటలో ఇండియన్ బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. ప్రస్తుతం బ్యాంక్ అమలు చేస్తున్న ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో అందిస్తున్న డిపాజిట్ పథకాలు గురించి వివరించారు.

ఈ వాకథాన్ కార్యక్రమం చాల గొప్పగా నిర్వహించామని, ఈ కార్యక్రమంలో సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొని సహకరించటం ఎంతో ప్రోత్సాహకరంగా ఉంది అన్నారు.

గోవిందపురం గ్రామం పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ఏకగ్రీవం

పలాస, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం గోవిందపురం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు విద్యార్థి తల్లిదండ్రులు చైర్మన్ మరియు వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా కర్ని శ్రీను వైస్ చైర్మన్‌గా గొర్లె శాంతారావు కో అప్టేడ్ మెంబర్ పాలవలస వేణు గోపాల్ మరియు లిలావేటి శంకర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్‌గా పోతల.నీలవేణి, వైస్ చైర్మన్ గా మెట్ట మన్మధరావులి, కో అప్టేడ్ మెంబర్ గా గొరకల విగ్నేష్, దున్న రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గోవిందపురం మాజీ పి. ఎచ్.సి చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన విద్యారంగాన్ని చక్కదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు మన ఎమ్మెల్యే

గౌతు శిరీష తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపాన.గోపి, గొరకల విగ్నేష్, లావేటి శంకరరావు, గొర్లె గణేష్, రత్నాల తుంభనాదం, పాలిన మోహన్ రావు, గుంట సత్యం, మెట్ట నారాయణ, పాలిన చంద్రయ్య, పాలవలస వేణు గోపాల్, నక్క రామచంద్ర, పాఠశాల బోధన సిబ్బంది, విద్యార్థులు, కృష్ణార్జున సభ్యులు, గ్రామ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సికిల్ సెల్ ఎనిమియాపై కళాజాత ప్రదర్శన

దుంబ్రిగుడ, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై స్థానిక దుంబ్రిగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వి ఎస్ ఆర్ రూరల్ మీడియా కళాజాత జై శంకర్ శివ శంకర్ బృందం ఆధ్వర్యంలో గురువారం కళాజాత ప్రదర్శనతో అవగాహన కల్పించారు. సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి సోకిన వారికి ఏ విధమైన వైద్య సేవలు చేసుకోవాలనే దానిపై కళాజాత ప్రదర్శన రూపంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక వైద్యాధికారి పి రాంబాబు మాట్లాడుతూ సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిగ్రస్తులకు అకస్మాత్తుగా రక్తం శాతం తగ్గిపోతు ఉంటుందని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి సరైన పౌష్టికాహారం తీసుకుంటూ ఉండాలని చెప్పారు. ప్రభుత్వం కూడా ఈ వ్యాధిపై ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ఈ వ్యాధి నివారణకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ వ్యాధి నివారణకు ప్రభుత్వం అందించే సలహా సూచనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని , ఎంపీహెచ్ఈఓ జె సౌరి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, కళాజాత బృందం సభ్యులు గిరిజనులు పాల్గొన్నారు.

లక్ష్మిపురం పాఠశాలలో విద్యా కమిటీ ఎన్నిక

భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం, లక్ష్మీపురం గ్రామపంచాయతీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లక్ష్మీపురం నూతన విద్యా కమిటీ చైర్మన్ మొకర శంకరరావు, వైస్ చైర్మన్ కరుభుక్త ఆదిలక్ష్మి మరియు నూతనంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ 15 నెంబర్లు ఈరోజు ప్రమాణ స్వీకారం జరిగినది. ముఖ్యఅతిథిగా గాడువెంకటప్పడు, గాడువెంకటనారాయణ, గాడుతాతి నాయుడు, మొకర నా యుడు, కనకల సూరిబాబు, కరుభుక్త అప్పలరాజు, కనకల ఆదినారాయణ, కనకల వెంకటరమణ, కరుభుక్త జోగినాయుడు, గుడ్డాల ఎల్లయ్య, బోని వెంకట రమణ, కనకల సూరిబాబు, కంటుబభుక్త కొండబాబు మరియు హై స్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎన్ఆర్ఎస్టి విద్యా వాలంటీర్లను కొనసాగించాలి

దుంబ్రిగుడ, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: గతంలో పాఠశాలలు లేని గ్రామాల్లో పని చేసిన ఎన్ ఆర్ ఎస్ టి విద్యా వాలంటీర్లను కొనసాగించాలని మాజీ విద్యా వాలం టీర్ కే సాంబమూర్తి డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బడి ఈడు పిల్లలున్న పాఠశాలలు లేని గ్రామాల్లో గతంలో సుమారు ఐదేళ్లపాటు ఎన్ ఆర్ ఎస్ టి విద్య వాలంటీర్లుగా పనిచేసి గిరి విద్యాభివృద్ధికి దోహద పడ్డామని చెప్పారు. అయితే మళ్లీ ఈ ఏడాదిలో ప్రభుత్వం ఎన్నారైస్టి విద్యా వాలంటీర్లను నియమించేందుకు చర్యలు తీసుకుంటుందని, అందులో గతంలో పనిచేసిన వారికి ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. గతంలో పనిచేసిన సుమారు 18 నెలల వేతనాలు కూడా చెల్లించలేదని చెప్పారు. ప్రభుత్వ స్పందించి గతంలో పనిచేసిన ఎన్ ఆర్ ఎస్ టి విద్యా వాలంటీర్లకు ప్రాధాన్యత కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

వాయిదా పడ్డ పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు తిరిగి 17న

రావికమతం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: గురువారం జరగాల్సిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు ఆగస్టు 17న నిర్వహించినామని మండల విద్యాశాఖ అధికారి తలుపులు తెలిపారు. ముందుగా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం గురువారం ఎన్నిక జరగాల్సి ఉందన్నారు. అయితే వీటిని వాయిదా వేస్తూ డీఈవో ఉత్తరాలు జారీ చేశారని చెప్పారు. తిరిగి ఈ ఎన్నికలను 17న నిర్వహించాలని అదే చలో జాతీయ అని తెలిపారు.దీనికి సంబంధించిన నోటిఫికేషన్‌ను మండలంలో 71 పాఠశాలలో జారీతో పాటు ఓటర్ల జాబితా ప్రదర్శించామని చెప్పారు. ఈనెల 12న ఈ జాబితా అభ్యంతరాలు స్వీకరిస్తామన్నారు. చైర్మన్ ఎన్నిక వైస్ చైర్మన్ ఎన్నిక 17వ తేదిన నిర్వహించనున్న మని వివరించారు.

పెండింగ్ కేసులపై దృష్టి సారించండి

మర్రిపాలెం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పెండింగ్ కేసులపై దృష్టి సారించాలని విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి సిబ్బందికి సూచించారు. ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ ను సీ.పీ గురువారం మధ్యాహ్నం సందర్శించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించి, ఎప్పటిక ప్పుడు పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అలాగే కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు కేసులకు సంబంధించిన రికార్డులను సీ.పీ పరిశీలించారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

కొత్తకోట సిఐ అప్పలనాయుడు

రావికమతం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు హితవు పలికారు. కొత్తకోట జూనియర్ కాలేజీలో గురువారం విద్యార్థులకు మాదక ద్రవ్యాలు వలన అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన విచక్షణ జ్ఞానం కోల్పోతారన్నారు. మత్తుకు అలవాటు పడితే అక్రమ సంపాదన మార్గాల వైపు దృష్టి వెళ్లి జైలు పాలు అవుతారని తెలిపారు. ఇదిలా ఉండగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వలన ప్రమాదాలు ఎదురైన పక్షంలో మరణాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ దృష్ట్యా హెల్మెట్ దారుణ పై ప్రచారం చేయాలని కోరారు.ఇవ్వ్ టిజింగ్, ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించ

భీమిలి డైట్‌లో క్విట్ ఇండియా
ఉద్యమ సంస్మరణ కార్యక్రమం

భీమునిపట్నం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి నేటి యువతలో ఇంకనూ కొనసాగాలని డైట్ ప్రిన్సిపాల్ ఎం. జ్యోతి కుమారి అన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థలు గురువారం క్విట్ ఇండియా ఉద్యమ సంస్మరణ కార్యక్రమం వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన ఇంకా కొన్ని అవాంఛనీయ అవలక్షణాలు దేశంలో అమలు జరుగుతున్నాయని అవినీతి, అశుభ్రత, అసమానత, మాదక ద్రవ్యాలు మొదలగునవి విచ్చలవిడిగా జరుగుతున్నాయని, వీటిని దేశం నుండి పారద్రోల డానికి అందరూ కంకణం కట్టుకోవాలని ఆమె ఉద్బోధించారు. క్విట్ ఇండియా ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మరో మలుపు తిప్పిందని, 1942 ఆగస్టు 8న గాంధీజీ చేసిన ప్రసంగం లో మరణమో లేక స్వతంత్రమో అని ఆయన గర్జించిన సందర్భాన్ని సీనియర్ అధ్యాపకులు జి.జి.ఎస్. నాగేశ్వరరావు గుర్తు చేశారు. ఆనాడు స్వాతంత్రోద్యమంలో జాతీయ కాంగ్రెస్ సారధ్యంలో జరిగిన ఉద్యమాన్ని నాయకుల త్యాగాన్ని ఆయన వివరించారు. డైట్ నుండి భీమునిపట్నం వీధులలో క్విట్ ఇండియా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సి.ఏ. సోమయాజులు, ఎం. మహాలక్ష్మి, జె. మాధవి, పి. హరిణి, జి. రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమానికి తీరని లోటు

పార్వతిపురం రూరల్, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి అకాల మరణం పార్టీకి తీరని లోటుని ప్రజా పోరాట క్షేత్రంలో అది తీర్చలేని పార్టీ నాయకులు అన్నారు. గురువారం ఉదయం బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం పార్టీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సంతాపం, ప్రకటించి నివాళులర్పించిన అర్పిం చారు. బుద్ధదేవ్ చిత్రపటానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, పట్టణ కార్యదర్శి గొర్ల వెంకటరమణ, రాష్ట్ర కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ యూనియన్ ,సిఐటియు నాయకులు తులసీరామ్ పూలమాలవేసి నివాళులర్పించారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్దదేవ్ భట్టాచార్య మృతి చెందడం, ఆయన వయసు 80 ఏళ్లు. ఆయన 11 ఏళ్ల పాటు బెంగాల్ సీఎంగా చేశారు.. బెంగాల్‌లో సుమారు 34 ఏళు వామపక్ష పార్టీలు ప్రభుత్వాన్ని ఏలాయి. సీఎంగా బుద్దదేవ్ విధులు చేపట్టారు. బెంగాల్ ప్రజలకు ప్రభుత్వంగా,పార్టీగా అనేక సేవలు అందించారు రాష్ట్ర ప్రభుత్వాలు నడపడంలో ఆదర్శాన్ని చూపించారు. రాష్ట్ర హక్కులు, ప్రజల హక్కుల కోసం అనేక ఉద్యమా లు చేపట్టి నేటి ఉద్యమాల్లో కార్మికులు ప్రజలు,యువతకు విద్యార్థులకు ఆదర్శ ంగా నిలిచారని నాయకులు కొనియాడా ఆయన స్ఫూర్తిగా ప్రజా ఉద్యమ,పోరాటాలు చేపట్టాలనీ, దేశ ఐక్యతకు నష్టం చేసే మతోన్మాద బీజేపీకి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు.

బాబా సన్నిధిలో అన్న సమారాధన

కే కోటపాడు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: అన్నదానంలో పాల్గొని శిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ చైర్మన్ వేగిరామారావు అన్నారు. ప్రతి గురువారం జరిగే అన్నసమారాధనలో ప్రసాదాలు స్వీకరణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ పుట్టినరోజులు, పెళ్లి రోజులు పరిష్కరించుకొని ప్రతి గురువారం ఇక్కడకు వచ్చి ప్రసాదాలు స్వీకరించి బాబా ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ గురువారం కింతాడ పంచాయతీ సర్పంచ్ బండారు ముత్యాల నాయుడు ఆశీస్సులతో పేదవారికి అన్న సందర్భంగా జరిపామని తెలిపారు. అనంతరం బాబా పారాయణం జరిగింది. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, బాబా భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మరిడిమాంబ ఒడ్డు మొక్కు పండగ

కే కోటపాడు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మండల కేంద్రం కే కోటపాడులో గురువారం మరిడిమాంబ తల్లి ఒడ్డుమొక్కు పండుగ భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం నుండి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం ఎత్తిడి గుర్రాలు, డప్పు వాయిద్యాలు, బాణసంచా కాల్పులతో గ్రామస్తులంతా సామూహికంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ ఆధ్వర్యంలో మూడు పండుగల్లో చివరిదైన ఈ మరిడిమాంబ ఒడ్డు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి జగన్మోహన్ తో పాటు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

పంద్రాగస్టు పరేడ్‌కు చిననందిపల్లి విద్యార్థిని ఎంపిక

దేవరాపల్లి, ఆగస్ట్ 8, మేజర్‌న్యూస్: చిననందిపల్లి గ్రామానికి చెందిన సబ్బవ రపు దివ్యనయన విజయవాడలో ఈనెల 15న రాష్ట్రప్రభుత్వం నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ పరేడు ఎంపికయిం ది దివ్య నయన ఈ విషయాన్ని విద్యార్థిని తండ్రి సబ్బవరపు రమణ స్థానిక విలేకర్లకు తెలిపారు. విశాఖలోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్న దివ్య నయన ఎన్సీసీ విద్యార్థిని. విశేష ప్రతిభ కనబరిచి పంద్రాగస్టు వేడుకలకు ఎంపికైంది.

రోగులకు పళ్ళు రోట్లు పంపిణీ

నక్కపల్లి, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: విశాఖ ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ , జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ జన్మదిన సందర్భంగా నల్లల దొరబాబు ఆధ్వర్యంలో మండలంలోని గొడిచెర్ల పీహెచ్ సిలో రోగులకు పాలు ,రొట్టె, పండ్లు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్డెంట్ శ్రావణి సంధ్య, శ్రీకాంత్ , కుమారి , బిజెపి , జనసేన నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన సిపిఎం నాయకులు

నక్కపల్లి, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు ఇచ్చిన వినతి పత్రంపై స్పందించి పరిష్కారానికి సిద్ధమైన ఆయనకు సిపిఎం నాయకులు అభినందనలు తెలిపారు.2024 జూలై 11 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం, దార్ల పూడి వద్ద పోలవరం ఎడమ కాలువ సందర్శనకు వచ్చిన సందర్భంగా సిపిఎం పార్టీ గా పాయకరావుపేట నియోజకవర్గం లో గల ప్రధాన సమస్యలు పై వినతి పత్రం అందజేసిన విషయం తెలిసినదే.వీటిపై సంబంధిత అధికారులు సంప్రదింపులు చేస్తున్నారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు పై ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ చేసి నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు కు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలియ చేయడం ఎంతో ఆనందంగా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు తెలిపారు. అనకాపల్లి జిల్లా వైద్య విధాన పరిషత్ కో- ఆర్డినేటర్ కూడా ఫోన్ చేసి వారికి కూడా ప్రభుత్వం నుండి అందిన సమాచారం తెలియజేయడం ఆనందంగా ఉందని అన్నారు ,ఆ విషయాన్ని నక్కపల్లి ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రి సూపరింటెండెంట్ ద్వారా కూడా తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు.

పండుగ కాదు.. ఆదివాసీల సమస్యల పోరాట దినం

పార్వతిపురం రూరల్, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ ఆదివాసీల దినోత్సవం అంటే పండగ చేసుకుని రోజు కాదని ..పూర్వం గిరిజనుల హక్కుల కోసం ఎంతోమంది ప్రాణాలు బలిదానం చేసి పోరాట పట్టినతో ముందుకు సాగారని వారి యొక్క జ్ఞాపకాలు గుర్తు చేసుకుని ఉద్యమస్ఫూర్తితో ముందుకు వెళ్లాలని రైతు కూలీ సంఘం నాయకులు వర్మ అన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు అధ్యక్షతన గురువారం స్థానిక గిరిజన భవన్ సమావేశం నిర్వహించారు. గిరిజన దినోత్సవం అంటే అడవి తల్లి విగ్రహానికి పాలాభిషేకం కాదని గిరిజనులు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడమే నిజమైన దివాసీల దినోత్సవం పేర్కొన్నారు. ఈనాడు ప్రభుత్వాలు ఆదివాసి దినోత్సవం రోజు గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలను పొగడడం, కొందరు రాజకీయ నాయకులకు సన్మానం చేయడం కనిపిస్తుంది కానీ ఆదివాసీలహక్కుల గురించి, సమస్యల గురించి వాళ్లు మాట్లాడటం మనకు కనిపించదు ఆరోపించారు. ఐటీడీఏ పరిధిలో 171 గ్రామాలు నాన్ షెడ్యూల్ గ్రామాలుగా ఉన్నాయని, దీనివల్ల ఎంతోమంది గిరిజనుల భూములు భూస్వాముల,

పెత్తందారుల చేతుల్లో కి పోయాయని అన్నారు. మరోవైపు షెడ్యూల్ గ్రామాలలో కూడా చట్టాలను అమలు చేయట్లేదని విమర్శించారు. 1/70 చట్టం, పిసా చట్టం, 2006 అటవీ హక్కుల చట్టం వంటి వాటిని ఎందరో గిరిజనులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్నారని. ఇప్పుడు వాటిని పక్కనపెట్టి అడవి సంరక్షణ నియమాలు-2023 ఇది ఆదివాసులను గెంటివేసే విధంగా ఉందని దీనికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు.గిరిజన ఉత్పత్తులను %+జ+% ద్వారా కొనుగోలు చేయాల్సిన ప్రభుత్వాలు నేడు జీసీసీ ని నిర్వీర్యం చేస్తున్నాయని కనీసం జీడీపీకలను కూడా కొనుగోలు చేయకుండా కనీస మద్దతు ధరను ప్రకటించకుండా గిరిజనులను తీవ్ర దోపిడీకి గురి చేస్తున్నాయని అన్నారు. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు పి. శ్రీ నాయుడు, ఎం. భాస్కర్ రావు, కే. వెంకట స్వామి, కందుల పదం సర్పంచ్ తాడంగి కన్నం నాయుడు, కుంతేసు పంచాయతీ సర్పంచ్ హిమరక పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఐ గొర్లి రామునాయుడుకు ప్రభుత్వ లాంఛనాలతో ఘన నివాళులు
కేజే పురంలో అంత్యక్రియలు

కే కోటపాడు, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: అనకాపల్లి జిల్లా, సబ్బవరం మండల కేంద్రం పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా ఉద్యోగంచేస్తున్న గొర్లి రామ్ నాయుడు(56) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అయితే గురువారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని తెలుసుకున్న, అనకాపల్లి జిల్లా, సూపరిండెంట్ పోలీస్ దీపిక ఆదేశాల మేరకు గొర్లి రామనాయుడు మృతదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నివాళులర్పించారని ఆదేశించారు. దీంతో పోలీసులు కే కోటపాడు మండలం, కేజే పురం (వెలమ పాలెం) మృతుడు రాము నాయుడు స్వగ్రామానికి పార్థివ దేహాన్ని చేర్చారు. అక్కడే గ్రామ సర్పంచ్ ఎడ్ల రమేష్. ఎడ్ల ఎరుకమ్మ ఆధ్వర్యంలో ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నివాళు లు అర్పించి, అంత్యక్రియలు జరిపారు. దహన సంస్కారాలు నిమిత్తం 10 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు, కుటుంబ సభ్యులు, అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు ఉన్నారు.

నాగూరు జిల్లాపరిషత్తు పాఠశాల చైర్మన్‌గా గౌరీశ్వరి

-అభినందించిన ఎంపీటీసీ సత్తిబాబు, టిడిపి కన్వీనర్ మధు, తదితరులు

-పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్ చే ప్రమాణ స్వీకారం

గరుగుబిల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహిం చిన పాఠ శాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల్లో మేనేజ్మెంట్ కమిటీ చైర్మ న్ గా లావేటి గౌరిశ్వరి (చిలకాం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా వైస్ చైర్మన్ గా ధర్మవరపు సూరిశెట్టితో పాటు సభ్యులు ఎన్నికయ్యారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్ని కైన పాఠ శాల విద్యాకమిటీ మేనేజ్మెంట్ చైర్మన్, మరియు వైస్ చైర్మన్, సభ్యులుచే ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా మండల పరిషత్తు ప్రాథమి కోన్నత పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా దత్తి జనార్ధన రావు ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈసందర్భంగా మం డల పరిషత్తు ప్రాథమి కోన్నత పాఠశాల లో చైర్మన్ గా ఎన్ని కైన చైర్మన్ తో పాటు సభ్యులచే ప్రమాణ స్వీకా రం చేయించారు. పాఠశాల మేనే జ్మెంట్ కమిటీ చైర్మన్ , మరియు వైస్ చైర్మన్, సభ్యులుగా ఎన్నికైన వారికి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు, నాగూరు ఎంపిటిసి సభ్యులు మరియు అరకు పార్ల మెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)లు అభినందించారు. ఈకార్యక్రమంలో కేతిరెడ్డి అచ్యుత రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

-నాగూరు, గరుగుబిల్లి, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో అంతరాయం -ఉదయం 8నుండి మధ్యాహ్నం 12గంటలు వరకు సరఫరా నిలుపుదల

గరుగుబిల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా ట్రాన్స్ కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి వి కిషోర్ కుమార్ ఆదేశాలు మేరకు నాగూరు, గరుగుబిల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ షన్ నిర్వహణ పనులు కారణ%శీ%గా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయనున్నారు. ఈమేరకు విద్యుత్తు సబ్ స్టేషన్ నిర్వహణ పనులతో పాటు ఆయా గ్రామాలకు విద్యుత్తు సరఫరా చేస్తున్న విద్యుత్తు లైన్ లకు ఆను కుని ఉన్న చెట్లు కొమ్మలను తొలగించడం జరుగుతుందన్నారు. నాగూరు , గరుగుబిల్లి విద్యుత్తు సబ్స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలకు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గం టల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయడం జరుగు తుంద న్నారు. నిర్వహణ పనులు కారణంగా విద్యుత్తు సరఫరా నిలుపుదల చేయనున్న నేపథ్యం లో వినియోగదారులు ఈవిష యంను గమనించాలని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ శంకరరావు తెలిపారు. మెయింటినెన్స్ పనులు కారణంగా గరుగుబిల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గొట్టివలస, మరుపెంట, ఉద్దవోలు, చినగుడబ, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమంలు

-భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం

-పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

గరుగుబిల్లి, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హో మంలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాత సేవ, కాకడ హారతి, తదితర పూజా కార్యక్రమాలు జరిగా యి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగ ణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహా య సహకారాలతో శ్రీఅనగా దేవి సహిత జైగురు దత్త హోమంలను నిర్వహించారు. అదే విధంగా హోమంలు చేయించు కోవడంవల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మనసులో కోరిన కోర్కెలు నెరవేరు తాయని తెలిపారు. ఆలయ అర్చ కులు నల్లకాం తం శ్రీనువాసరావు శ్రీఅనగా దేవి సహిత జైగురు దత్త హోమంలను నిర్వహిం చడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. హోమంలు కార్యక్ర మంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రములను కమిటీ సభ్యులు అందజే శారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్రమంను నిర్వహించడం జరిగిం దని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో చీపురుపల్లి, గొ ట్టివలస, నరిసిపురం, బర్లి, తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేర కు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదంలను అందజేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా అన్న సమారాధన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు భీమిలి రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: పోలాకి శ్రీనివాస రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్ జోన్ 3) విశాఖపట్నం వారి ఆదేశాలు మేరకు ఉదయం 09.00 గంటల నుండి సాయంత్రం 04:00 గంటల వరకు,33 కేవీ భీమిలి - చిప్పడ , మరియు 11 కేవీ భీమిలి టౌన్, 11 కేవీ భీమిలి రూరల్, 11 కేవీ ఉప్పాడ ఫీడర్స్ నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని భీమిలి ఏ. ఈ. ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కింది ప్రాంతాలైన సోమన్నపాలెం, రెడ్డులపాలెం, కాపుల దిబ్బడిపాలెం, నగరపాలెం, మంగమారిపేట, వైఎస్సార్ జగనన్న కాలనీ, వుడా అపార్ట్మెంట్స్, బ్యాంక్ కాలనీ, తాతాజీ నగర్, ఏళ్లంపేట, మహాలక్ష్మీపురం, దెక్కటిపాలెం, రాజలింగంపేట, రేఖవనిపాలెం, రాయపాలెం, మరదపాలెం, ములకుద్దు, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. కావున మాకు వినియోగదారులు సహకరించ వలసిందిగా కోరారు.

ప్రతి ఒక్క రైతు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి
మండల వ్యవసాయ శాఖ అధికారిణి డి. రూప

రావికమతం, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: మండలంలో సాగు చేసే ప్రతి రైతు సాగు చేస్తున్న పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి డి.రూప కోరారు తహసీల్దార్ కార్యాలయం లో ఈ క్రాప్ నమోదు పై రెవెన్యూ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క రైతు కు సంబంధించిన భూములు లో రెవెన్యూ సిబ్బంది ఈక్రాప్ నమోదు చేయాలని కోరారు. దీనివలన ప్రకృతి వైపరీత్యాలు ఎదురైన సందర్భంలో ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం పొందవచ్చునున్నారు. అలాగే పంటల బీమా కు సంబంధించి ఈ క్రాప్ చేసుకున్న రైతులు ప్రీమియం సొమ్ము కట్టనవసరం లేదన్నారు. నమోదైన రైతుల నుంచి ప్రభుత్వం వరి పంటను కొనుగోలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ డి టి మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పాత మల్లంపేటలో పొలంబడి

గొలుగొండ, ఆగస్టు 8, మేజర్‌న్యూస్: వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలని సమగ్ర ఎరువులు యాజమాన్యం ద్వారా తిట్టుబడి తగ్గించి నాణ్యమైన పంట ఉత్పత్తులు సాధించాలని ఏ డి ఏ టి శ్రీదేవి తెలిపారు గురువారం మండలంలో పాత మల్లంపేట గ్రామంలో పొలంబడి కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి శ్రీదేవి మాట్లాడుతూ అర్హులైన పౌలు రైతులందరూ విలేజ్ రెవెన్యూ అధికారుల ద్వారా కవులు గుర్తింపు కార్డులు పొందాలని తెలిపారు వరి పంటలు సాగు పద్ధతుల గురించి రైతులకు పూర్తిస్థాయిలో వివరించారు ప్రతి రైతు తమ పంటల వివరాలను వారి యొక్క రైతు సేవా కేంద్రాల సిబ్బంది ద్వారా నమోదు చేయించుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వి ఎ ఎ, వి హెచ్ ఎ ఎఇఓ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో
పాఠశాల విద్యా కమిటీ ఎన్నికలు

భీమునిపట్నం, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: స్థానిక గొల్లల పాలెం లో ఉన్న కస్తూరీబా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు సక్రమంగా జరిగాయి. ఈ ఎన్నికలలో ప్రతి తరగతి నుండి ముగ్గురు చొప్పున సభ్యులు నియమించబడ్డారు .వారిలో ఒకరు చైర్మన్ గా చందవరపు కుమార్, వైస్ చైర్మన్ గా ఇంటి రవణమ్మ గారు గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా సమగ్ర శిక్షా జి.సి.డి.ఓ. శ్రీమతి డా. కలిషా బేగం మాట్లాడుతూ పాఠశాలయజమాన్య కమిటీ ఎన్నికలలో గెలుపొందిన వారికి అభినందనలు తెలియజేసి పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాలయం ప్రిన్సిపాల్ గంగా కుమారి గారు మాట్లాడుతూ పాఠశాల సర్వతో ముఖాభివృద్ధికి మనందరం ఐకమత్యంగా కృషి చేయాలని చెప్పారు. గెలుపొందిన వారు తమ వంతు బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ ఎన్నికల నిర్వహణలో విద్యాలయం సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్నకు వెంకన్న చిత్రపటాన్ని
అందజేసిన వైకాపా రాష్ట్ర నేత వీసం



నక్కపల్లి, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తాడేపల్లిలో కలిసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎంపిటిసి సభ్యులు బచ్చల రాజుతో కలిసి శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. గురువారం. ఈ సందర్భంగా రామకృష్ణ కు జగన్మోహన్ రెడ్డి అభినందనలు తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఎప్పుడూ ఉంటదని రామకృష్ణతో జగన్ అన్నారు.

అమరావతి చేరుకున్న వైకాపా ప్రజాప్రతినిధులు

నక్కపల్లి, ఆగష్టు 8, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలిసేందుకు పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలానికి చెందిన వైకాపా ఎంపీటీసీలు, సర్పంచులు గురువారం ఉదయం అమరావతికి చేరుకున్నారు. రాష్ట్ర మాజీ కార్పొరేషణ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ నాయకత్వంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ ఆధ్వర్యంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, ఎంపీటీసీలు వీసం దేవి, కోల్నాటి పార్వతి, బుజ్జి ,ఉప సర్పంచ్ వీసం రాజు, గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు తదితరులు తాడేపల్లిలో కలవనున్నారు.